Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 223 మేడ్చల్ మల్కాజ్‌గిరి 2 సెప్టెంబర్ 2023 శనివారం పేజీలు : 4

### పట్టణ పేదలకు ఇళ్ల పథకం ఈ నెలలోనే షురూ!

న్యూఢిల్లీ : ఎర్రకోట వేదికగా పంద్రాగస్టున ప్రధాని మోదీ ప్రకటించిన మేరకు.. తక్కువ వడ్డీ బ్యాంకు రుణాలతో పట్టణ పేదలు, మధ్య తరగతి వారు ఇళ్లు నిర్మించుకునే కొత్త పథకాన్ని కేంద్రం ఈ నెలలోనే ప్రారంభించనుంది. పట్టణాలు, నగరాల్లో గృహ రుణం తీసుకునేవారికి వడ్డీపై రాయితీ ఇవ్వడం దీని ఉద్దేశం. ఇందుకు సంబంధించి విధివిధానాలు దాదాపు సిద్ధమయ్యాయని గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రి హర్దీపసింగ్ పురి తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. కాగా, కేంద్రం అల్పాదాయ వర్గాలు లేదా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం ప్రవేశపెడుతున్న కొత్త పథకం.. “రుణ ఆధారిత రాయితీ పథకం” (సీఎల్ఎసఎస్) తరహాలోనే ఉండనున్నట్లుగా తెలుస్తోంది.

# నియోజకవర్గాల్లో.... పరిస్థితి ఎలా ఉంది?

## ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్న కేసీఆర్!!



# అయోమయం!

హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయబోయే పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన కేసీయార్ ఇపుడు జిల్లాల నుండి ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటున్నారట. టికెట్లు దక్కని సీనియర్లు, ఆశావహుల రియాక్షన్ ఏ విధంగా ఉండబోతోంది ? పార్టీలో ఉండేదెవరు, బయటకు వెళ్ళిపోయేదెవరు అనే విషయాలపై ఆరాలు తీస్తున్నారు. అసమ్మతి నేతల మద్దతుదారులు పెట్టకుంటున్న సమావేశాలపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నారు. ఖమ్మం, మల్కాజ్ గిరి, అసిఫాబాద్, ఉప్పల్ లాంటి అనేక నియోజకవర్గాల్లోని పార్టీ యంత్రాంగాలు ఇపుడిదే పనిలో పడ్డాయి. పాలేరులో తనకు టికెట్ దక్కుతుందని తుమ్మల నాగేశ్వరరావు అనుకున్నారు. అయితే కేసీయార్ కందాళం ఉపేందర్ రెడ్డికి టికెట్ ప్రకటించారు. దాంతో తుమ్మల మద్దతుదారులు, క్యాడర్ మండిపోతున్నారు. ఖమ్మంలోని ఒక ఫంక్షన్ హాలులో పెద్ద మీటింగే పెట్టుకున్నారు. కేసీయార్ ను అమ్మనాబూతులు తిట్టడమే కాకుండా వెంటనే తుమ్మల కాంగ్రెస్ లో చేరాలని డిమాండ్లు చేశారు. ఇక కొత్తగూడెం విషయంలో కూడా ఇదే జరిగింది. జలగం వెంకటరావు తనకు టికెట్ ఆశించారు. అయితే వనమాకే టికెట్ దక్కింది. మల్కాజ్ గిరిలో తనకు, మెదక్ లో తన కొడుక్కి టికెట్లు కావాలని మైనంపల్లి హన్నంతరావు చాలా ప్రయత్నాలు చేసుకున్నారు. అయితే మైనంపల్లికి టికెట్ ఇచ్చిన కేసీయార్ కొడుక్కి టికెట్ ఇవ్వలేదు. దాంతో మైనంపల్లి కేసీయార్, హరీష్ తదితరులపై నోటికొచ్చినట్లు మాట్లాడారు. మద్దతుదారులతో భారీ మీటింగ్ పెట్టారు. ఖానాపూర్లో రేఖానాయక్ కు టికెట్ ఇవ్వలేదు. దాంతో ఆమె పొర్లిపొర్లి ఏడుస్తున్నారు. ఆమె భర్త శ్యామ్ నాయక్ కాంగ్రెస్ లో చేరారు. మరి రేఖ ఏమిచేస్తారన్నది ఆసక్తిగా మారింది. మద్దతుదారులతో సమావేశమవుతున్నారు. ఉప్పల్ టికెట్ ను మాజీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆశించారు. అయితే కేసీయార్ టికెట్ ఇవ్వలేదు. దాంతో బొంతు తన మద్దతుదారులతో సమావేశాలు పెట్టుకుంటున్నారు. పైన చెప్పుకున్నవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. టికెట్లు దక్కని సీనియర్లు, ఆశావహులు చాలామంది తమ మద్దతుదారులతో మీటింగులు పెట్టుకుంటున్నారు. వీళ్ళంతా ఏమిచేస్తారన్నది ఆసక్తిగా మారింది. రెండు మూడు రోజుల్లో భవిష్యత్తును ప్రకటించే అవకాశముంది.




ముంబయి: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార ఎన్డీయేను ఢీకొట్టేందుకు ఏర్పాటైన ‘ఇండియా’ కూటమి మూడో సమావేశం ముంబయిలో రెండో రోజు కొనసాగుతోంది. 28 పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరైన ఈ కీలక భేటీలో వచ్చే ఎన్నికల నాటికి ఉమ్మడి పోరుకు చేయాల్సిన సన్నద్ధతపై సమాలోచనలు జరుపుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ చేయాలని కూటమిలోని పార్టీలు తీర్మానం చేశాయి. ఇందులో భాగంగా 14 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కూటమికి సంబంధించి అత్యున్నత నిర్ణయాలు తీసుకొనే కమిటీగా ఇది వ్యవహరించనుంది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో సాధ్యమైనంత వరకు కలిసి పోటీ చేయాలని ‘ఇండియా’ కూటమిలోని పార్టీలు తీర్మానించాయి. వివిధ రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటు ప్రక్రియ తక్షణమే ప్రారంభించనున్నట్టు ఈ మేరకు సంయుక్తంగా ఓ ప్రకటన విడుదల చేశాయి.

సహకార స్ఫూర్తితో త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్టు ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలోని ప్రజా సమస్యలపై వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. అలాగే, వివిధ భాషల్లో “జుడేగా భారత్, జీతేగా ఇండియా” అనే థీమ్‌తో ప్రచార వ్యూహాలను సమన్వయం చేసుకొని పనిచేయనున్నట్టు పేర్కొంది. సెప్టెంబర్ 30 నాటికి సీట్ల సర్దుబాటు చేసే అంశాన్ని పూర్తి చేసేలా పనిచేయనున్నట్టు సమాచారం.

**సమన్వయ కమిటీ సభ్యులు వీళ్లే..** ‘ఇండియా’ కూటమి సమన్వయ కమిటీలో కాంగ్రెస్ నుంచి కేసీ వేణుగోపాల్, ఎన్సీపీ నేత శరద్ పవార్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆర్జేడీ నుంచి తేజస్వీ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ నుంచి అభిషేక్ బెనర్జీ, శివసేన నుంచి సంజయ్ రౌత్, జారండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆప్ నేత రాఘవ్ చద్దా, సమాజ్ వాదీ పార్టీ నుంచి జావేద్ అలీ ఖాన్, జేడీయూ నుంచి లలన్ సింగ్, సీపీఐ నేత డి.రాజా, నేషనల్ కాన్ఫరెన్స్ నుంచి ఒమర్‌అబ్దుల్లా, పీడీపీ నుంచి మెహబూబా ముఫ్తీ ఉన్నట్టు సమాచారం. ఈ అత్యున్నత నిర్ణాయక కమిటీ తక్షణమే సీట్ల పంపకాలపై కసరత్తు ప్రారంభించనుంది.

## వివాదాస్పద నియోజకవర్గం టికెట్ రేసులో మహిళా సర్పంచ్



స్టేషన్ ఘనపూర్ : తెలంగాణలో ప్రస్తుత టర్మ్ ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదమైన నియోజకవర్గాలు కొన్ని ఉన్నాయి. ఎమ్మెల్యేల తీరుతో తరచూ ఆ నియోజకవర్గాలు వార్తల్లో నిలిచాయి. మరికొన్ని నియోజకవర్గాల పేర్లు.. భూ ఆక్రమణలు, దందాల నేపథ్యంలో మీడియాకెక్కాయి. అయితే, ఇంకొన్ని నియోజకవర్గాల్లో మాత్రం మహిళల పట్ల వేధింపుల ఆరోపణలతో సంచలనంగా మారాయి. అలాంటివాటిలో ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి, జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మరొకటి. బెల్లంపల్లిలో ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్త తనకు ఎదురైన లైంగిక వేధింపులపై ఢిల్లీ వరకు వెళ్లి పోరాడారు. ఆమె ఆరోపణలు ఎంతవరకు నిజమనేది ఇంతవరకు తేలలేదు. అయితే, బెల్లంపల్లి టికెట్ మళ్లీ సిటింగ్ ఎమ్మెల్యేకే దక్కింది. అయితే స్టేషన్ ఘనపూర్ లో మాత్రం సిటింగ్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం రాజయ్యను పక్కనపెట్టారు. ఆయన స్థానంలో మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ ఇచ్చారు. వాస్తవానికి ఇక్కడనుంచి దశాబ్దాలుగా శ్రీహరి ప్రాతినిధ్యం వహించారు. వరుస వివాదాల నేపథ్యంలో రాజయ్యకు టికెట్ దక్కడంపై మొదటి నుంచి అనుమానాలు ఉన్నాయి. దీనికితగ్గట్లే టికెట్ రాలేదు. కడియం వంటి బలమైన నాయకుడు ప్రత్యామ్నాయంగా ఉండడం కూడా దీనికి కారణం.

**రాజయ్య వేధిస్తున్నారంటూ రచ్చకెక్కి..** కడియం శ్రీహరి.. సీఎం కేసీఆర్ కు సన్నిహిత వ్యక్తి. టీడీపీలో ఉన్నప్పటి నుంచి వీరి మధ్య సాన్నిహిత్యం ఉంది. అందుకనే తెలంగాణ వచ్చాక కయంకు కేసీఆర్ పెద్దపీట వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి టర్మ్ లో డిప్యూటీ సీఎంనూ చేశారు. ఇప్పుడు మరోసారి ఘనపూర్ టికెట్ కూడా ఇచ్చారు. అయితే, ఇక్కడి పరిస్థితులు అనూహ్యంగా మారుతున్నాయి.

టికెట్ రేసులో తాను సైతం అని జానకిపురం సర్పంచి నవ్య ప్రకటించారు. .ఏడు దశాబ్దాల చరిత్రలో ఘనపూర్ లో ఒక్కసారి కూడా మహిళకు అవకాశం రాలేదని చెబుతున్నారు. తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను వేడుకోనున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రముఖులను భర్తతో పాటు కలవనున్నారు. కాగా, ఆరు నెలల కిందట ఎమ్మెల్యే రాజయ్యపై నవ్య సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ వివాదం చాలా రోజుల పాటు సాగింది. చివరకు సద్దుమణిగింది. అయితే, సర్పంచిగా ఉన్న ఆమె ఎమ్మెల్యే టికెట్ కోసం అర్జీ పెట్టుకోవడం వెనుక ఎవరి ప్రోద్భలమైనా ఉందా? సొంత ఆలోచనతోనే ఇలా చేశారా? అనేది తెలియాల్సి ఉంది.

**అసలు అవకాశం ఉందా..? :** సీఎం కేసీఆర్ ఇప్పటికే 115 మంది అభ్యర్థులతో జాబితా ప్రకటించారు. మరో నాలుగింటికే వెల్లడించాల్సి ఉంది. అందులోనూ ఘనపూర్ లో శ్రీహరికి టికెట్ ఖరారు చేశారు. అటుఇటుగా కొన్ని మార్పులు ఉంటాయని ఆయన చెప్పినప్పటికీ.. శ్రీహరిని మాత్రం తప్పించే అవకాశం లేదు. కానీ, సర్పంచి నవ్య చివరి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఆమె అడుగులతో ఘనపూర్‌లో పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.




# జమిలీకే... జై కొడతారా?

## ‘ప్రత్యేక’ సమావేశాల ఎజెండా ఇదేనా?

వరుస పెట్టి కీలక నిర్ణయాలు తీసుకునేస్తున్న మోడీ సర్కారు.. మరో భారీ నిర్ణయాన్ని తీసుకోవాలని డిసైడ్ అయ్యిందా? తమకున్న సానుకూలతలను పరిగణలోకి తీసుకొని తమ మార్క్ వేయాలని తపిస్తున్న మోడీ.. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లుగా చెబుతున్నారు.

అనూహ్య రీతిలో గురువారం మోడీ సర్కార్ కీలక ప్రకటన చేసింది. సెప్టెంబరులో పార్లమెంట్ అమ్రత్ కాల్ స్పెషల్ సెషన్ ను ప్రకటించింది. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్ని నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఎందుకిలా? ఏ ఎజెండాతో ఈ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి? అన్న విషయంలోకి వెళితే.. లోక్ సభకు ముందస్తుకు వెళ్లేందుకు వీలుగా కసరత్తు జరుగుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటివరకు వన్ నేషన్ సిరీస్ లో బోలెడన్ని మార్పులు తెచ్చిన మోడీ సర్కారు.. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ ను కూడా నిర్వహించాలని భావిస్తున్నారా? అన్నది చర్చగా మారింది. ప్రత్యేక సెషన్ లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టే అవకాశం ఉందంటున్నారు. ఒక దేశం.. ఒక ఎన్నిక బిల్లు పెట్టటం ద్వారా ఇప్పటివరకు సాగుతున్న ఎన్నికల విధానాన్ని మార్చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ మధ్యనే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన వేళ.. అనూహ్యంగా మళ్లీ ఐదు రోజుల పాటు ప్రత్యేక పార్లమెంట్ సెషన్ ను నిర్వహించటం వెనుక ఉద్దేశంపై కొత్త చర్చ జరుగుతోంది. జమిలి ఎన్నికలకు అనుకూలంగా బిల్లును తీసుకొచ్చిన పక్షంలో.. దానికి మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. లోక్ సభలో ఈ బిల్లుకు ఎలాంటి ఇబ్బంది లేనప్పటికీ.. రాజ్యసభలో మాత్రం ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొనటం ఖాయం. అక్కడ ఏదైనా తేడా జరిగితే.. వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేసి ముందస్తుకు వెళ్లిపోవాలన్న యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తే.. ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పాలి.

గ్యాస్ బండ మీద ఒక్కసారి రూ.200 చొప్పున తగ్గించటం.. రానున్న రోజుల్లో పెట్రోల్.. డీజిల్ మీద కూడా లీటరుకు రూ.5 వరకు ఒక్కసారిగా ధరలు తగ్గించేస్తూ ప్రకటన రావొచ్చన్న మాట బలంగా వినిపిస్తోంది. ఇవన్నీ కూడా ముందస్తుకు సంకేతాలుగా చెబుతున్నారు. షెడ్యూల్ ప్రకారం వచ్చే మేలో జరగాల్సిన లోక్ సభ ఎన్నికలు.. ఇప్పుడు జరుగుతున్న ప్రచారం ప్రకారం డిసెంబరులో జరిగే వీలుంది. మరో మూడు వారాలు ఆగితే.. జమిలిపై మరింత క్లారిటీ వస్తుందని చెప్పక తప్పదు.

# సంపాదకీయం

## భారత్ కి కన్ను గీటుతున్న పుతిన్ బైడెన్ ఏమంటారో...?

ప్రపంచం ఒక కుగ్రామం అయిన వేళ ఏ ఇద్దరు మధ్య యుద్ధం వచ్చినా మొత్తం విశ్వం మీద ప్రభావం పడుతుంది. అదే సమయంలో ఈ ఇద్దరికీ చెరో వైపునా లాగేసే వారూ ఉంటారు. ఎటూ కాకుండా తటస్థంగా ఉంటూ మన వ్యక్తిత్వాన్ని నిలుపుకుందామనుకుంటే కుదిరే రోజులు కావు. అయినా భారత్ కి అందరూ కావాలి అన్నదే నినాదం. శాంతి మన మంత్రం. అయితే అర్ధం చేసుకునే వారు ఉన్నారా అన్నదే ఇక్కడ చర్చ. ఇక రష్యా ఉక్రెయిన్ మీద పడి యుద్ధం చేయడాన్ని అంతా తప్పుపడుతున్నారు. భారత్ కూడా యుద్ధం వద్దు అనే చెబుతోంది. రెండు దేశాలూ కూర్చుని మాట్లాడుకోవాలని కూడా కోరుతోంది. అయితే ఈ విషయంలో పుతిన్ తో ఫోన్ లో ప్రధాని మోడీ మాట్లాడారు అలాగే ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్ స్కీతో కూడా చర్చించారు. అయినా ఈ యుద్ధం ఆగడం లేదు. నాటో దేశాలతో పాటు అమెరికా పెద్దన్న తెర వెనక ఉన్నారని రష్యా అనుమానం. దాన్ని నిజం చేసేలా ఉక్రెయిన్ రష్యాల మధ్య చర్చలు దోబూచులాట ఆడుతున్నాయి. యుద్ధం మాత్రమే నికరంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ అయితే తనది న్యూట్రల్ రోల్ అని చెప్పేసింది. ఐక్య రాజ్యసమితిలో కూడా ఎటూ ఓటేయకుండా తటస్థ వైఖరి అవలంబించింది. దాంతో అమెరికా ప్రెసిడెంట్ బైడెన్ కి కోపం వచ్చిందని అప్పట్లో ప్రచారం జరిగింది. ఇదిలా ఉండగా ఇపుడు రష్యా భారత్ కి ఉన్న ఉదుటన ఒక బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ యుద్ధం వల్ల ప్రపంచంలో చమురు ధరలు విపరీతంగా పెరుగుతాయన్న ఆందోళన ఉంది. అలాగే భారత్ లో ఆ భయాలు ఉన్నాయి. అయితే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ మాత్రం భారత్ పట్ల ప్రేమ చూపిస్తూ కారు చౌకగా చమురుని ఇస్తామని ఆఫర్ ఇచ్చేశారని ప్రచారం సాగుతోంది. రష్యా డిప్యూటీ ప్రధాని అలెగ్జాండర్ నొవాక్ అయితే దీని మీద కేంద్రంలో డైరెక్ట్ గా మాట్లాడారని తెలుస్తోంది. ఒక విధంగా ఇది భారత్ పరంగా చూస్తే సూపర్ ఆఫర్. భారత్ ఆర్ధిక వ్యవస్థ మొత్తానికి ఊపిరి ఇచ్చే పరిణామం. అయితే ఇక్కడే లోతుగా కేంద్రం ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది అంటున్నారు. ఎందుకంటే అమెరికా సహా యూరోపియన్ దేశాలు భారత్ పట్ల ఎలా వ్యవహరిస్తాయి అన్న మీమాంస అయితే ఉంది. ఇక రష్యా ఆఫర్ చూస్తే క్రూడయిల్ నిల్వలు పెద్ద ఎత్తున అక్కడ పేరుకుపోతున్నాయి. మిగిలిన ప్రపంచంలో బ్యారెల్ క్రూడాయిల్ ధర 139 డాలర్లకు చేరగా రష్యా మాత్రం భారత్ కే మా ఆఫర్ అని ఊరిస్తోంది. అయితే ఇది అంతర్జాతీయ పరిణామాలను కూడా దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాల్సిన అంశమని అంటున్నారు. ఏకపక్షంగా రష్యా ఆఫర్ కి తలొగ్గితే మిగిలిన ప్రపంచానికి భారత్ దూరం అయ్యే ప్రమాదం ఉంది. ఏది ఏమైనా రష్యా బంపర్ ఆఫర్ మాత్రం ఊరించే విధంగానే ఉంది.

# ఉద్యాన వనాలకు మహర్దశ



గోదావరిఖని : గతకొంత కాలంగా నిరాదరణకు గురవుతున్న నగరంలోని పలు ఉద్యానవనాల నిర్వహణకు రామగుండం నగరపాలిక చర్యలు తీసుకుంటోంది. 'అమృత్'తో పాటు వివిధ నిధులతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉద్యానవనాల నిర్మాణం చేపట్టినప్పటికీ నిర్వహణ సరిగా లేకపోవడంతో క్రమక్రమంగా రూపు కోల్పోతున్నాయి. ఎట్టకేలకు ఏడాది పాటు నిర్వహణ కోసం వేర్వేరుగా రూ.24 లక్షల అంచనాలతో టెండర్లు నిర్వహించిన నగరపాలిక అర్హులైన గుత్తేదార్లకు పనులు అప్పగించింది. త్వరలోనే నిర్వహణ పరమైన పనులు మొదలయ్యే అవకాశం ఉంది. హరితహారంలో భాగంగా నగరంలోని మూడుచోట్ల ఏర్పాటు చేసిన మియావాకి బృహత్ ప్రకృతి వనాలను రెండేళ్ల పాటు నిర్వహణకు రూ.30 లక్షలు వెచ్చించేందుకు ఇటీవల పాలకవర్గ సమావేశంలో తీర్మానం చేశారు.

ఏడు పార్కులు.. రూ.24 లక్షలునగరంలోని ఏడు పార్కులను ఏడాది కాలం పాటు నిర్వహించేందుకు రెండు విభాగాలుగా రూ.24 లక్షలతో టెండర్లు నిర్వహించి గుత్తేదారునకు పనులు అప్పగించారు. పూర్తిస్థాయిలో ఏర్పాటైన ఉద్యానవనాల్లోని కొన్నింటిలో పచ్చదనం ఆనవాళ్లు లేకుండా పోయింది. టీచర్స్ కాలనీలోని పార్కులో చెట్లను కొట్టేయడంతో పాటు కిందనున్న గడ్డిని పూర్తిగా కాల్చివేశారు. ఇప్పుడు ఈ ప్రాంతం మైదానాన్ని తలపిస్తోంది. పలు పార్కుల్లో చిన్నారులు ఆడుకునే ఆటవస్తువులు సైతం శిథిలమయ్యాయి. నిర్వహణపై శ్రద్ధ కనబరిచిన నగరపాలిక ఆయా ఉద్యానవనాల పునరుద్ధరణకు సైతం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలోని బృహత్ ప్రకృతివనాన్ని అటవీ శాఖ అధికారులు ప్రత్యేకంగా నిర్వహించినప్పటికీ తాజాగా నగరపాలిక ఆధ్వర్యంలోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు రామగుండం, గంగానగర్‌లోని బృహత్ ప్రకృతి వనాల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నారు. దుర్గానగర్, గౌతమినగర్, టీచర్స్ కాలనీ, విఠల్‌నగర్‌లోని ఉద్యానవనాల నిర్వహణ బాధ్యతను ఓ గుత్తేదారునకు, పీకే రామయ్య కాలనీ, గంగానగర్, బి-పవర్‌హౌస్ కూడలిలోని పార్కుల నిర్వహణను మరో గుత్తేదారునకు అప్పగించారు.

స్థానికుల సహకారం.. సొసైటీ పర్యవేక్షణపార్కు నిర్వహణలో స్థానికుల సహకారంతో పాటు గౌతమినగర్ సొసైటీ పర్యవేక్షణ ఉండాలి. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటి స్థానంలో కొత్తవి బిగించాలి. గత కొంతకాలంగా నిర్వహణ లేకపోవడంతో పచ్చదనం కనుమరుగైంది. నగరపాలక అధికారులు, గుత్తేదారు ప్రత్యేక శ్రద్ధ వహించి గౌతమినగర్ పార్కును ఆదర్శంగా తీర్చిదిద్దాలి. స్థానికులకు మానసిక ఉల్లాసం కలిగించేందుకు ఉద్యానవనం ఎంతో దోహదపడుతుంది.కె.లింగమూర్తి, గౌతమినగర్ప్రహరీ ఎత్తు పెంచాలిటీచర్స్ కాలనీలో ఉన్న పార్కు ప్రహరీ ఎత్తు పెంచాల్సి ఉంది. ఎత్తు తక్కువగా ఉండటంతో కొందరు గోడలు దూకి పార్కులోకి వచ్చి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఇటీవల చెట్లను కొట్టివేయడంతో పాటు గడ్డిని కాల్చేయడంతో పార్కు ఆనవాళ్లు లేకుండా పోయింది. టీచర్స్ కాలనీతో పాటు పరిసర ప్రాంత వాసులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేలా పార్కును అభివృద్ధి చేయాలి. నిర్వహణలో కాలనీవాసుల సంపూర్ణ సహకారం ఉంటుంది. ఆర్.శంకర్, టీచర్స్ కాలనీ

# పావలా వడ్డీ రాయితీ హుళక్కేనా?



రామగుండం : మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం గ్రామాల్లోని మహిళా సంఘాలకు భారీ మొత్తంలో రుణ సహాయాన్ని అందిస్తూ ప్రోత్సహిస్తోంది. బ్యాంకుల నుంచి రుణ సదుపాయాన్ని అందుకున్న ఎందరో మహిళలు తమ స్వయం ఉపాధికి బాటలు వేసుకుంటున్నారు. సొంతగా యూనిట్లను స్థాపించి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కిరాణ దుకాణాలు, పిండి గిర్నీలు, హోటళ్లు తదితర వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను వాయిదా రూపంలో సకాలంలో చెల్లిస్తూ వ్యాపారంలో వచ్చే ఆదాయాన్ని పొదుపు చేసుకుంటున్నారు. అయితే పావలా వడ్డీ డబ్బులను తిరిగి మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయడం లేదు. వడ్డీ రాయితీని ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో ప్రతి నెలా వడ్డీలు కడుతూ నష్టపోతున్నారు. జిల్లాలో వడ్డీ రాయితీ బకాయిలు రూ. 65.62 కోట్లు పేరుకుపోయాయి. మహిళా సంఘాల సభ్యులు నాలుగేళ్లుగా ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది.జిల్లాలోని 12 మండలాల్లో 411 గ్రామైక్య సంఘాలు, 9,810 స్వయం సహాయక సంఘాలున్నాయి. వాటిలో 1,10,247 మంది మహిళలు సభ్యులుగా కొనసాగుతున్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేసేది. రుణాలు పొందిన వారికి కొద్ది నెలల్లో వడ్డీ డబ్బులను తిరిగి సంఘాల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేది. ఈ లెక్కన 2015-2016 ఆర్థిక సంవత్సరంలో 8,121 స్వయం సహాయక సంఘాలకు రూ. 5.24 కోట్లు, 2016-2017 ఆర్థిక సంవత్సరంలో 8,131 స్వయం సహాయక సంఘాలకు రూ. 7.65 కోట్లు, 2017-2018 ఆర్థిక సంవత్సరంలో 8,744 స్వయం సహాయక సంఘాలకు రూ. 6.94 కోట్ల చొప్పున మూడేళ్లలో రూ. 19.85 కోట్లను విడుదల చేసింది. 2018-2019 ఆర్థిక సంవత్సరం నుంచి 2021-2022 వరకు వడ్డీ విడుదలను నిలిపివేసింది. ఈ నాలుగేళ్లలో పావలా వడ్డీ రూ. 65.62 కోట్లు మహిళా సంఘాలకు రావాల్సి ఉంది. వడ్డీని సర్కారు విడుదల చేయకపోవడంతో ఆర్థిక ప్రోత్సాహం కరవై మహిళలు స్వయం ఉపాధి సాధనలో వెనకబడిపోతున్నారు. చాలా మంది మహిళలు ఆయా యూనిట్లను స్థాపించడానికి ఆసక్తి చూపించని పరిస్థితి ఏర్పడింది.

వెంటనే మంజూరు చేయాలి- బైరి జ్యోతి, కావేరి మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఎల్లారెడ్డిపేటఎల్లారెడ్డిపేట మండలంలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) కావేరి మండల సమాఖ్య కింద 46 గ్రామైక్య సంఘాలు, 1,160 సహాయక సంఘాలున్నాయి. వాటిలో 12,726 మంది సభ్యులుగా కొనసాగుతున్నారు. దాదాపుగా అన్ని సంఘాలు రుణాలు పొందాయి. అయితే నాలుగు సంవత్సరాలకు సంబంధించి సుమారు రూ. 8 కోట్ల వరకు వడ్డీ రాయితీ రావాల్సి ఉందని తెలుసుకున్నాం. వడ్డీ రాయితీని జమ చేస్తే మహిళలు మరింత ఆర్థిక ప్రగతి సాధిస్తారు. ప్రభుత్వం స్పందించి, పావలా వడ్డీ రుణాలకు చెందిన వడ్డీని మంజూరు చేయాలి.ప్రభుత్వం నుంచి బడ్జెట్ విడుదల కావాలి- రవికుమార్, అదనపు డీఆర్డీఓ, ఐకేపీ, రాజన్న సిరిసిల్లరుణాలపై వడ్డీ రాయితీ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంది. అందుకు సంబంధించిన బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో జమ అవుతాయి. మహిళా సంఘాలు ప్రతి నెలా బ్యాంకుల్లో వడ్డీ చెల్లింపులను బట్టి ఎంతమేరకు బడ్జెట్ కావాలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. మహిళలు ఆందోళన చెందవద్దు.

# అస్తవ్యస్తంగా వీధి దీపాల నిర్వహణ

కరీంనగర్ : నగర పాలక సంస్థ పరిధి వీధిదీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఏ లైటు ఎప్పుడు వెలుగుతుందో, ఏ సమయంలో నిలిపివేస్తారో తెలియకుండా మారింది. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమయాల్లో మార్పులు చేయాల్సి ఉండగా అదేదీ పట్టించుకోవడం లేదు. సాయంత్రం 40 నిమిషాల ముందు ఆన్ కావడం, ఉదయం రెండు గంటలు ఆలస్యంగా ఆఫ్ అవుతుండటంతో విద్యుత్తు బిల్లు కూడా పెరుగుతుంది. ఈఈఎస్ఎల్ పర్యవేక్షణ గత కొన్ని నెలలుగా అటకెక్కింది. ఈ సంస్థకు నగరపాలక సంస్థ రూ.2.50 కోట్లు బకాయి ఉండటంతో ఇందులో పని చేసే సిబ్బందికి ఆ సంస్థ నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడంలేదని సమాచారం. ఫలితంగా వారంతా సక్రమంగా వీధుల్లో లేకపోవడంతో సమస్యలు వస్తున్నాయి.ఎల్ఈడీ లైట్ల కొరత..నగరపాలికలో ఉన్న లైట్లను మరమ్మతులు చేసేందుకు, కొత్త వీధిదీపాలు బిగించాలంటే సమస్యలు తప్పడం లేదు. వీటి కొరత విషయాన్ని నిర్వహణ సిబ్బంది గోప్యంగా ఉంచుతున్నారు. ఆయా డివిజన్లలో అంధకారం ఉంటే మరమ్మతులు చేసి బిగించేందుకు నెలకు కనీసం వెయ్యి లైట్లు అవసరమవుతాయి. ప్రస్తుతం 18, 70, 110 వాట్ల లైట్లు లేకపోవడంతో ఫిర్యాదులు వస్తే సిబ్బంది రెండు, మూడు ఉన్న చోట్ల తొలగించి అదే ప్రాంతంలో సర్దుబాటు చేస్తున్నారు. వీధిలైట్లు ఇవ్వాల్సిన సంస్థకు రూ.కోట్లు బకాయి పడటంతో సామగ్రి నిలిపివేశారని తెలిసింది. ప్రతి నెలా ఈ మొత్తాన్ని చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదనే విషయం తెలిసినా నిధుల సమస్య వెంటాడుతోంది.

సమయపాలన ఏదీ?నగరంలోని 60 డివిజన్లలో ఎల్ఈడీ వీధిలైట్లు టైమర్‌తోనే పని చేస్తూ వెలుగులు ఇస్తున్నాయి. ఎక్కడైనా వెలగకపోతే నేరుగా సిబ్బంది అక్కడికి వెళ్లి ఆన్ చేస్తారు. ఉదయం, సాయంత్రం పూట నిర్ణీత సమయం ప్రకారం రావాల్సి ఉండగా, నెల రోజులుగా అస్తవ్యస్తంగా తయారైంది. వీటికి టైమర్లు అమర్చకపోవడం, ఉన్న వాటిని పట్టించుకోకపోవడం, పాత సీసీఎంఎస్ బాక్సులు ఉండటంతో అవి చెడిపోవడం, వీటికే మరమ్మతులు చేస్తుండటంతో ఇబ్బందులు వస్తున్నాయి.డివిజన్లు : 60మొత్తం వీధిదీపాలు: 25,981సీసీఎంఎస్ డబ్బాలు: 5301500 లైట్ల కోసం లేఖ రాశాం డి.కిష్టప్ప, ఈఈ, కరీంనగర్ నగర పాలికనగరానికి 1500 వీధిదీపాలు అవసరమని లేఖ రాశాం.

# సమస్యలు అనేకం.. పాలకుల నిర్లక్ష్యం

రామగుండం : నగరపాలక పరిధిలోని 23వ డివిజన్ అభివృద్ధితోపాటు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేవారే కరవయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ డివిజన్‌కు ప్రాతినిథ్యం వహించిన కార్పొరేటర్ గత ఏడాది మృతి చెందారు. ఏడాదైనా ఎన్నికలు నిర్వహించలేదు. ఈ డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించే వారు కరవయ్యారు. ఆటోనగర్ ప్రాంతంలో సరైన నిర్వహణ లేక చెత్త పేరుకుపోతోంది. దీనికి తోడు ఈ డివిజన్‌లోని ప్రధాన మురుగు కాలువలో పూడిక నిండి దుర్వాసన వస్తుంది. అధికారులు సైతం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగర పాలక అధికారులు ఈ డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ఇవీ సమస్యలు.. ఆటోనగర్‌లో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి



కాలేదు. వాటి నిర్మాణానికి పాలకులు, అధికారులు దృష్టి సారించాలి. బి-థర్మల్ నుంచి వచ్చే బూడిదను సమీపంలోని బూడిద చెరువులో నిల్వ చేస్తారు. ఈ బూడిద చెరువులోని నీరు కాకతీయనగర్, ఆటోనగర్‌ల నుంచి మేడిపల్లి కూడలి సమీపంలోని ప్రధాన మురుగు కాలువ ద్వారా వెళ్తుంది. కాకతీయనగర్, ఆటోనగర్‌లలో ఉన్న మురుగు కాలువల్లో పూడిక నిండి బూడిద నీరు పైకి వస్తోంది. సుభాష్‌నగర్‌కు ఆనుకొని ఉన్న గుట్ట నుంచి వర్షాకాలంలో వరద నీటితోపాటు రాళ్ళు కిందికి వస్తున్నాయి. వీటిని అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఆటోనగర్ సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సర్వీసు రహదారికి ఫెన్సింగ్ అసంపూర్తిగా ఉంది. ఆటోనగర్ తరలింపు నేటికీ పూర్తి కాలేదు. భీమునిపట్నంలో ప్రధాన మురుగు కాలువలో చెత్త, పూడిక నిండిపోయింది. దీంతో సమీపంలోని కాలనీవాసులు దుర్వాసనతో బారిన పడుతున్నారు. సుభాష్‌నగర్ సమీపంలోని సులభ్‌కాంప్లెక్స్ నిర్వహణ లేక నిరుపయోగంగా మారింది.

# కొనసాగుతున్న మహా జాతర ఏర్పాట్లు

రామగుండం :దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే మహా శివరాత్రి జాతరకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుమారు రూ.2.86 కోట్లతో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. పనులు చివరి దశకు చేరుకున్నాయి.రాజన్న ఆలయంలో మహా శివరాత్రి జాతర ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేపడుతుంది. ఇప్పటికే కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో రెండు సార్లు జాతర సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి చేపట్టాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనులన్నీ ఈ నెల 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రత ఏర్పాట్లపై ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసులతో సమీక్షించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించడంతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పనులన్నీ చివరి దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 3 లక్షల మంది పైగా వస్తారన్న అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే ఆలయ గోపురాలు, ప్రాకారాలకు రంగులు పూర్తయ్యాయి. ఆలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు వేశారు. పార్కింగ్ స్థలంలో అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. షామియానాలు, కోల్‌కత్తా పెండాల్స్, విద్యుత్తు దీపాలు, అలంకరణ తదితర పనులు పూర్తి కావాల్సి ఉంది. శివార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్కింగ్ స్థలంలో ఫ్లడ్ లైట్లు, వేదిక పనులు చేపడుతున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. కోడె మొక్కులు చెల్లించుకునే వారికి పార్కింగ్ స్థలం నుంచి క్యూలైన్ ఏర్పాటు చేశారు. భక్తుల స్నానాలకు ధర్మగుండంతో పాటు పార్కింగ్ స్థలంలో షవర్లను ఏర్పాటు చేశారు. అక్కడే దుస్తులు మార్చుకునే గదిని సిద్ధం చేశారు. క్యూలైన్లలోనూ, ఆలయ పరిసరాల్లోనూ శుద్ధజలం అందించేందుకు ఆరు ప్రాంతాల్లో రాజన్న జలప్రసాదం కేంద్రాలను సిద్ధం చేశారు. భక్తులు జాగరణ చేసేందుకు చలువ పందిళ్లు వేశారు. తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలను నిర్మించారు. మరో ఎనిమిది మొబైల్ టాయిలెట్ బస్సులను తెప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు వాటర్, మజ్జిక ప్యాకెట్లు అందించేందుకు చర్యలు తీసుకొంటున్నారు. జాతర సమయంలో పారిశుద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు, వీధులను శుభ్రంగా ఉంచేందుకు మూడు షిఫ్టుల్లో దాదాపు 400 మంది కార్మికులు విధులు నిర్వహించనున్నారు. వీరితో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. పట్టణంలోకి వచ్చే రోడ్లకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. రహదారుల వెంబడి సూచిక బోర్డులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు.

రెండు రోజుల్లో పూర్తి చేస్తాం- కృష్ణ ప్రసాద్, ఈవో, రాజన్న ఆలయం మహా శివరాత్రి జాతర పనులు రెండు రోజుల్లో దాదాపు పూర్తవుతాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకొంటున్నాం. మహా శివరాత్రికి మూడు రోజుల్లో దాదాపు 3 నుంచి 4 లక్షల మంది వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నాం.

# పర్యాటక ప్రాంతంగా మెట్లబావి

వరంగల్ : శివనగర్‌లోని కాకతీయుల కాలం నాటి మెట్లబావిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి పునరుద్దరణ చర్యలు చేపట్టనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వరంగల్ ఫోర్టు రోడ్డు 34వ డివిజన్ శివనగర్‌లో ఉన్న కాకతీయుల కాలంనాటి మెట్లబావిని హైదరాబాద్ బన్సీలాల్‌పేటలోని మెట్లబావిలా పునరుద్ధరించాలని, వరంగల్‌కు చెందిన తోట మహేష్ అనే వ్యక్తి రాష్ట్ర పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి ట్విటర్ ద్వారా తీసుకెళ్లగా ఆయన కలెక్టర్‌కు పంపారు. స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, మేయర్ సుధారాణి, హైదరాబాద్ బన్సీలాల్‌పేటలోని మెట్లబావిని పునరుద్ధరి ంచిన సాంకేతిక



నిపుణులతో కలిసి ఇక్కడి బావిని పరిశీలించారు. నిపుణుల సూచనలు పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణకు వెంటనే ప్రతిపాద నలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా మెట్ల బావిలో పూడికతీత ప్రక్రియను వెంటనే చేపట్టాలని మేయర్ సుధారాణి, కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, సాంకేతిక బృంద సభ్యులు కల్పన రమేష్, వెంకటేష్, వాత్సల్య, ఖిలావరంగల్ మండల తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, బల్దియా ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, ఏఈ హబీబ్ తదితరులున్నారు.

# నల్గొండ సిగలో ఐటీ నగ

నల్గొండ : నల్గొండ సిగలో...ఐటీ టవర్ నగ చేరింది. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐటీ టవర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. అత్యాధునిక టెక్నాలజీ, కార్పొరేట్ హంగులు, విశాలమైన గదులతో నిర్మించిన ఈ టవర్...నల్గొండ ప్రాంతానికి సరికొత్త సొబగులను తెచ్చిపెట్టింది. అతి త్వరలోనే దీన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. నల్గొండ ఐటీ టవర్‌లో కార్యకలాపాల నిర్వహణకు ఇప్పటికే ఆయా కంపెనీలతో ఐటీశాఖ ఒప్పందాలను కుదుర్చుకుంది. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న నల్గొండ జిల్లా కేంద్రంలో జాబ్‌మేళాను నిర్వహించనున్నారు. సుమారు 15 కంపెనీలు మేళాలో పాల్గొననున్నాయి. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. సెప్టెంబరు రెండో వారంలో ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఐటీ టవర్‌ను ప్రారంభించనున్నామని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు.

యువతలో చిగురించిన ఆశలు

ఐటీ టవర్ ఏర్పాటుతో స్థానిక యువతలో ఆశలు చిగురించాయి. నల్గొండ పరిధిలోనే మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఉంది. వర్సిటీ పరిధిలో 80 డిగ్రీ, 20 పీజీ కళాశాలలున్నాయి. దీంతో పాటు ఒక ఇంజినీరింగ్ కళాశాల ఉంది. ఇక్కడ ప్రతి ఏటా 15వేల మంది వరకు డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కొలువుల కోసం హైదరాబాద్, ముంబయి, బెంగళూర్, చెన్నై, కోలకత్తా వంటి రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. ఐటీ టవర్ రాకతో స్థానికంగానే కొలువులు



లభించనుండడంతో విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగ మేళాలో పాల్గొనే కంపెనీలు ఇవే...

సెప్టెంబరు 1న నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించే జాబ్‌మేళాలో డిమాంట్జ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, స్వాల్ష్‌బి, న్యూమెరిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, కేబీకే బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హిట్లూప్, బీసీడీసీ క్లౌడ్ సంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, స్మార్ట్ ఐఎంఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎన్‌పోల్వ్ డేటా సొల్యూషన్స్, డిజిక్వార్మ్, విన్‌ఫోటైన్‌మెంట్ మీడియా అండ్ బ్రాడ్ కాస్టింగ్ (ఓపీసీ) ప్రైవేట్ లిమిటెడ్, కోణం ఫౌండేషన్, హెర్మిటేజ్ ఇన్ఫోటెక్, ఇన్ఫో జంక్షన్, జీఎస్ఆర్ మీడియా, పీజీకే టెక్నాలజీస్. బీఈ, బీటెక్, ఏదైనా డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులు.

ఐటీ టవర్ విశేషాలు

నల్గొండ పట్టణం హైదరాబాద్ రోడ్డులో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కన ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న 3 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐటీ టవర్ కోసం కేటాయించారు. నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.90 కోట్ల నిధులను వెచ్చించింది. ఇటీవలనే ఈ టవర్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది నిర్మాణం పూర్తిచేశారు. టవర్ నిర్మాణం పూర్తితో మిగిలిన స్థలాన్ని పార్కింగ్ ఇతర అవసరాల కోసం వాడనున్నారు.

రూ.10వేల నుంచి రూ.2లక్షల వరకు వేతనాలు

టాస్క్ ఆధ్వర్యంలో ఐటీ టవర్‌లో కొలువుల కోసం సెప్టెంబరు 1న నల్గొండ జిల్లా కేంద్రంలో ఉద్యోగ మేళాను నిర్వహించనున్నాం. సుమారు 15 కంపెనీలు పాల్గొంటాయి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు చేసుకొని వారు 1న జాబ్‌మేళాలో పేర్లు నమోదు చేసుకుని మేళాలో పాల్గొనవచ్చు. ఐటీ టవర్‌లో సమారు 1600 కొలువుల అవకాశం ఉంటుంది. మొదటి దశలో 500 మంది వరకు ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. మేళాలో పాల్గొన్న అభ్యర్థులకు రాత పరీక్ష, గ్రూప్ చర్చ, టెక్నికల్ రౌండ్, హెచ్ఆర్ రౌండ్‌ల ద్వారా పరీక్షలు పెట్టి ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. అర్హత సాధించిన వారికి నెల లేదా మూడు నెలల పాటు శిక్షణ ఉంటుంది. అభ్యర్థుల ప్రతిభ... కంపెనీలను బట్టి రూ.10వేల నుంచి రూ.2లక్షల వరకు వేతనాలు లభించనున్నాయి. అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో మేళాకు హాజరుకావాలి. ఎ.ప్రదీప్‌రెడ్డి, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) డైరెక్టర్

# వారధులు.. ప్రమాదానికి నెలవులు



భువనగిరి :ఎల్లారెడ్డిపేట నుంచి వీర్నపల్లి మీదుగా కోనరావుపేట మండలం మరిమడ్ల వరకు ఉన్న ప్రధాన రహదారిలో అల్మాస్‌పూర్ వద్ద లోలెవల్ కల్వర్టు ఉండేది. ప్రతి వర్షాకాలంలో భారీ వర్షాలకు వరద పోటెత్తితే వాహనాల రాకపోకలు స్తంభించేవి. దీంతో ఇక్కడ వంతెన నిర్మించారు. బ్రిడ్జికి ఇరువైపులా అప్రోచ్ రోడ్ల నిర్మాణంపై చేపట్టలేదు. దీంతో వంతెన వద్ద రోడ్డు ఎగుడు, దిగుడుగా ఉండటంతో ప్రమాదాలకు నెలవుగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో లోలెవల్ కల్వర్టులు, తక్కువ ఎత్తులోని కాజ్‌వేలతో ప్రయాణికులు, వాహనదారులు నానా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వరదల తాకిడికి లోలెవల్ కల్వర్టులు, కాజ్‌వేలు నీట మునుగుతుండటంతో వాహన రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఎల్లారెడ్డిపేట– వీర్నపల్లి ప్రధాన రహదారి సహా మండలంలోని కొన్ని ప్రాంతాల్లో వంతెనలు నిర్మించినా అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టడం లేదు. దీంతో నూతనంగా నిర్మించిన వంతెనల వద్ద తరచూ వాహన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగు చక్రాల వాహనాలు పల్టీ కొట్టగా, ద్విచక్రవాహనాలు అదుపు తప్పిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. అప్రోచ్ రోడ్లు వేయడంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ శివారులో ఎల్లారెడ్డిపేట–మరిమడ్ల ప్రధాన రహదారిలో రాపెల్లివాగుపై వారధి నిర్మాణానికి రెండేళ్ల క్రితం స్టేట్ సబ్ ప్లాన్ నిధులు రూ. 2.2 కోట్లు మంజూరవగా గతేడాది పనులను పూర్తి చేశారు. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది. రహదారి సరిగా లేక ఈ బ్రిడ్జి వద్ద వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదం బారిన పడటం పరిపాటిగా మారింది. వారధికి ఇరువైపులా అప్రోచ్ రోడ్డును ఎప్పుడు వేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇదే రోడ్డుపై అల్మాస్‌పూర్ వద్ద లోలెవల్ కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ. 80 లక్షల స్టేట్ సబ్‌ప్లాన్ నిధులతో వంతెన నిర్మించారు. దీనికి ఇరువైపులా భారీగా ఎగుడు, దిగుడులతో ప్రమాదకరంగా మారింది. వాహనాలను అజాగ్రత్తగా నడిపితే ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. ఇలా ఎల్లారెడ్డిపేట– మరిమడ్ల ప్రధాన రహదారిలో మొత్తం ఏడు వారధుల వద్ద అప్రోచ్ రోడ్లు నిర్మించలేదు.

మండలంలోని రాచర్ల గొల్లపల్లి– అల్మాస్‌పూర్ రహదారిలో గంగమ్మ ఆలయం వద్ద వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 2021లో రూ. 1.10 కోట్ల సీఆర్ఎఫ్ (సెంట్రల్ రోడ్ ఫండ్) నిధులు మంజూరయ్యాయి. గత సంవత్సరం మార్చిలో పనులు ప్రారంభించగా ఇటీవలే నిర్మాణం పూర్తయింది. ఇక్కడ అప్రోచ్ రోడ్లను కూడా వేశారు. అయితే ఈ బ్రిడ్జి ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా రక్షణ రాళ్లను ఏర్పాటు చేయలేదు. దీనికి సమీపంలోని మూలమలుపు వద్ద ఇటీవల ఓ కారు పల్టీ కొట్టగా డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇదే రోడ్డులో కిష్టునాయక్‌తండా వద్ద లోలెవల్ కాజ్‌వే స్థానంలో రూ. 60 లక్షల సీఆర్ఎఫ్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు.

ఎల్లారెడ్డిపేట– వీర్నపల్లి రెండు వరుసల రహదారిలో పలు చోట్ల లోలెవల్ కల్వర్టుల స్థానంలో బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయినా అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. అసంపూర్తి పనులతో ప్రయాణికులు, వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చీకటిపూట ప్రయాణానికి వారధుల వద్ద అవరోధంగా మారుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అప్రోచ్ రోడ్లను త్వరగా వేయాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

వర్షాల వల్ల అప్రోచ్ రోడ్ల నిర్మాణాల్లో జాప్యం ఏర్పడింది. ఎల్లారెడ్డిపేట– వీర్నపల్లి ప్రధాన రహదారిలో మొత్తం ఏడు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటి వద్ద అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు వారం రోజుల్లోగా ప్రారంభమవుతాయి. మధ్యలో వర్షాలు కురవకపోతే పనులకు ఎలాంటి ఆటంకం ఉండదు. దసరాలోగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. కిరణ్, ఆర్అండ్‌బీ ఏఈ, ఎల్లారెడ్డిపేట

# గుప్త నిధుల కోసం తవ్వకాలు



భువనగిరి : గుప్త నిధుల కోసం పాత ఇంట్లో తవ్వకాలు జరుపుతున్న ఇంటి యజమాని రఘుపాల్‌సింగ్‌తోపాటు మరో ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భువనగిరి పట్టణంలోని రెడ్డివాడలో ఓ పాత ఇంట్లో రెండు రోజుల నుంచి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం అందడంతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, భువనగిరి పట్టణ పోలీసులు దాడి చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాప్రాలోని ఆదర్శ్‌నగర్‌లో నివాసం ఉండే ఠాకూర్ రఘుపాల్‌సింగ్‌కు భువనగిరిలోని రెడ్డివాడలో ఓ పాత భవనం ఉంది. గతంలో ఈయన భువనగిరి పుర కార్యాలయంలో ఒప్పంద పద్ధతిలో ఉద్యోగిగా పని చేశాడు. ఆ ఉద్యోగం మానేసి కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు మకాం మార్చాడు. రెడ్డివాడలో ఉన్న ఇల్లు పురాతనమైనది కావడంతో అందులో ఎవరూ ఉండటం లేదు. రఘుపాల్ పూర్వికులు ఇతరుల నుంచి ఆ ఇల్లు కొనుగోలు చేశారు. అందులో గుప్తనిధులు ఉన్నాయనే నమ్మకంతో తవ్వకాలు జరపాలని రఘుపాల్ సింగ్ భావిస్తుండేవాడు. అందుకు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు కూలీలు, ఓ బంధువుతో కలిసి ఇంటి లోపల తవ్వకాలు చేస్తున్నారు. అనుమా నాస్పద తవ్వకాలపై ఎస్బీ పోలీసులకు సమాచారం అందింది. ఎస్బీ సీఐ వేణుగోపాల్, పట్టణ ఇన్‌స్పెక్టర్ సుధీర్‌కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని తవ్వకాలు నిలిపేశారు. తవ్వకాలకు వినియోగించిన గడ్డపారలు, డ్రిల్లింగ్ యంత్రం, పూజ సామగ్రిని స్వాధీనం చేసుకున్నా రు. 15 అడుగుల లోతు వరకు తవ్వకాలు జరిపినట్లు గుర్తించామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. తవ్వకాలు జరిపిన స్థలంలో పురాతన వస్తువులు బయటపడలేదని ప్రాథమిక విచారణ తేలిందని చెప్పారు. పూర్తి దర్యాప్తు, విచారణ అనంతరం నిందితులపై కేసులు నమోదు చేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# కాదు మార్కులు..కావాలి మార్పు

ఇందూరు : 'డియర్, ఈ మార్కులు అంగీకరించాలంటే ధైర్యం కావాలి. అది నీకు ఉంది.' అంటూ ఓ తల్లి తన కూతురుకు వచ్చిన సున్నా మార్కులకు రాసిన సందేశం ఇది. దీనిని ఆ కూతురు ట్విటర్‌లో పోస్టు చేసి తన జీవితంలో ఆ సందేశం తీసుకొచ్చిన మార్పును వివరించారు. గణితంలో 15 మార్కులకు సున్నా రావడంతో తన తల్లి కోప్పడకుండా ప్రోత్సహించారని, ఆ స్ఫూర్తితో తర్వాత చదువులో రాణించినట్లు రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ సందేశం నెట్టింట్లో వైరల్‌గా మారింది. ముఖ్యంగా పోటీ పరీక్షల శిక్షణకు కేంద్రంగా పేరొందిన రాజస్థాన్ కోటాలో ఆత్మహత్యలపై సూపర్–30 కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఆనంద్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేయడంతో మరింత చర్చనీయాంశమైంది. ఆదివారం కోటాలో నాలుగు గంటల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు తనువు చాలించడమే ఇందుకు కారణం. దీనిపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా స్పందించి విద్యార్థుల మరణాలు ఆందోళన కలిగించాయన్నారు. "విద్యార్థులు మిమ్మల్ని మీరు నిరూపించుకోవడం కాకుండా మీ గురించి మీరు తెలుసుకోండి. పరీక్షల్లో విజయం సాధించలేకపోవడం జీవిత ప్రయాణంలో ఒక భాగమే. దానర్థం మీ ప్రతిభ వేరేగా ఉంది. దానికోసం వెతికతే మిమ్మల్ని మీరు కొత్తగా కనుక్కుంటారు" అని రాసుకొచ్చారు. ఫలితాల తర్వాత బడి నుంచి వచ్చిన పిల్లలను మొదట అడిగే ప్రశ్న 'ఎన్ని మార్కులు వచ్చాయి?'.. వారి మార్కులు తెలిసిన తర్వాత స్నేహితుడు/పొరుగువారి పిల్లలకు ఎన్ని వచ్చాయి? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. వారి కంటే తక్కువ వచ్చినా?, గతంలో కంటే మార్కులు తగ్గినా తల్లిదండ్రులు స్వీకరించటం లేదు. ఈ రోజుల్లో పిల్లల ప్రగతి నివేదిక (ప్రోగ్రెస్ కార్డు) తల్లిదండ్రులకు ప్రతిష్ఠాత్మక (ప్రిస్టీజియస్) రిపోర్టుగా మారింది. ఇలాంటి ధోరణితో పిల్లలపై మార్కుల ఒత్తిడి పెరుగుతోంది. వారి ఆసక్తి, అభిరుచులకు భిన్నంగా చదువుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఫలితంగా విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన, నిరుత్సాహం పెరిగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్నే పలువురు మేధావులు, విద్యావేత్తలు అధ్యయన పూర్వకంగా తెలిపారు. ఒత్తిడి వద్దు: చదువు అంటే నైతిక విలువలతో కూడిన క్రమబద్ధ జీవన విధానానికి అవసరమైన జ్ఞానాన్ని పొందడం. ఇది వ్యక్తిగత వృద్ధితో పాటు కుటుంబ, సమాజ, దేశ అభ్యున్నతికి ఉపయుక్తంగా ఉండాలన్నది నిపుణులు, పెద్దలు చెప్పిన మాట. కానీ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రుల సూచన, ఇతర కారణాలతో అధిక మంది విద్యార్థులు వారి.. వారి స్థాయిని బట్టి ప్రముఖ సంస్థల్లో ప్రవేశాలు, ఉన్నత ఉద్యోగం అనే ధోరణిలో ఉంటూ మార్కుల కోసం ఆరాటపడుతున్నారు. వాటి వెంట పడుతుండటంతో తెలియకుండానే ఒత్తిడికి గురవుతున్నారు. దీంతో ఏ చిన్న విషయాన్ని తట్టుకునే స్థితిలో లేక తరచూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఏటా బోర్డు పరీక్షల ఫలితాలు వెలువడే సమయంలో కనీసం ఒకరిద్దరైనా ఆత్మహత్య చేసుకుంటారు. మరికొన్ని సందర్భాల్లో అసలు ఫలితాలు రాకముందే ఏదో ఊహించుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇలా ఏడాది మొత్తంలో పదిమంది వరకు తనువు చాలిస్తుంటారు. ఈ మధ్య ఒత్తిడి తట్టుకోలేక వైద్య విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం ఆందోళన కలిగించే విషయం.

గురువులు.. సమయపాలన ప్రాధాన్యం వివరించాలి.

వెనుకబడిన విద్యార్థులను నిరుత్సాహపరిచే బదులు మరింత ఎక్కువ దృష్టి సారించి లోపాలు సరిదిద్దాలి. తరగతి గదిలో వారితో కలిసిపోయి సరదాగా నవ్వుతూ.. నవ్విస్తూ ఉంటే పిల్లలు వారి అనుభవాలను వ్యక్తం చేయడానికి ఆసక్తి కనబరుస్తారు. దీంతో వారి ఆలోచనలు తెలుస్తాయి. సరైనవైతే కొనసాగించడానికి, తప్పుడు దారిలో ఉంటే చక్కదిద్దడానికి వీలవుతుంది.

చదువంటే భారంగా కాకుండా అర్థం చేసుకునేలా బోధించాలి. మార్కులు సాధించాలనే లక్ష్యం పెడితే కష్టం. తక్కువ మార్కులు రావడానికి చేసిన పొరపాటును వివరించి సవరించుకునేలా ప్రోత్సహించాలి. తల్లిదండ్రులు.. ఒత్తిడి తగ్గించే జీవన విధానం నేర్పించాలి. సమతుల ఆహారం తీసుకోవడం, కంటి నిండా నిద్రపోవడం, వేకువ లేవడం, వ్యాయామం చేయడం వంటివి అలవాటు చేయాలి. విద్యార్థుల మదిలో సానుకూల ఆలోచనలు పెంపొందించాలి. చదువులో తడబడినా, విఫలమైనా ఎత్తిపొడవకుండా ప్రతి అపజయం విజయానికి మెట్టు అన్న ధోరణిని అలవాటు చేయాలి. పిల్లల్లో ఒత్తిడి, భయాందోళనలు లాంటివి గమనిస్తే కొంత సమయం కేటాయించి మాట్లాడాలి.

# స్త్రీనిధి రుణ బకాయిలపై ప్రత్యేక దృష్టి

ఆలేరు: ఒకప్పుడు మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తున్నాయనే మాట ఉండేది. కానీ నేడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో వసూలు చేయడానికి సంబంధిత అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. డ్వాక్రా సంఘాల రాయితీ రుణ బకాయిలు తిరిగి చెల్లించే క్రమంలో అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా మెప్మా, సెర్ప్ పరిధిలో మొత్తం 19,864 సంఘాలకు గాను సభ్యులకు 'స్త్రీనిధి' కింద ఇప్పటి వరకు రూ.170 కోట్లు రుణం ఇవ్వగా ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు రూ.102 కోట్లు సభ్యుల నుంచి వసూలు లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఈ ఆగస్టు నాటికి చూసుకున్నట్లయితే రూ.58.98 కోట్లు సభ్యుల నుంచి బకాయిలు రావాల్సి ఉండగా కేవలం రూ.33.97 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తుంది. ఇంకా సుమారు రూ.25 కోట్ల వరకు ఈ నెలాఖరు వరకు సభ్యుల నుంచి రుణ బకాయిలు రావాల్సి ఉంది. గత సంవత్సరం ఆగస్టు నాటికి రుణాల వసూళ్లు 80 శాతం వరకు ఉండగా ప్రస్తుతం 60 శాతం మాత్రమే వసూలు ఉండటం గమనార్హం. ఇందులో 1761 సంఘాల పరిధిలోని సభ్యుల నుంచి ఇప్పటి వరకు ఒక్క కిస్తు కూడా జమ కాలేదని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ విషయమై సభ్యులు తీసుకున్న అప్పులు



సకాలంలో రాబట్టేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖ వర్గాలు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

కారణాలు కొన్ని ఇలా..

స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం నెలకు రెండు పర్యాయాలు సమావేశమై అప్పులు, పొదుపుల విషయమై చర్చించాలి. ఇవి నామమాత్రంగానే చేపడుతున్నారనే ఆరోపణలున్నాయి. స్త్రీనిధి విభాగానికి తగిన సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి ఉన్నత అధికారులు గతంలో పంపిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. వీవోఏలు చెల్లించిన రుణాలు, కిస్తులను స్త్రీనిధి మేనేజర్లు సరి చూస్తారు. ఒక్కొక్కరికి రెండు, మూడు మండలాలు బాధ్యతలు ఉండటంతో పనిభారం కారణంగా చిక్కులు ఏర్పడుతున్నాయి. వీవోఏలకు అన్నీ సకాలంలో చెల్లింపులు జరిగితే ఇచ్చే ఇన్సెంటివ్ మాత్రమే ఉంటుంది. వీవో పరిధిలో ఒక్క సభ్యురాలికి వాయిదా మీరిన అప్పు ఉన్నా రావడం లేదనే వాదన ఉంది. దీంతో వారిలో నిర్లిప్తత ఉందనేది స్పష్టం. తమకు పని భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, భవిష్యత్తును ప్రభుత్వపరంగా ప్రకటించి తమను ఆదుకోవాలనే డిమాండ్ వీరి నుంచి కొంతకాలంగా ఉంది. ప్రధానంగా క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రుణాలు సకాలంలో చెల్లించి ప్రభుత్వ రాయితీలను పొందాల్సిన అవసరం ఎంతైనా ఈ విషయమై వీరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి.

ప్రణాళిక రూపొందిస్తున్నాం

జిల్లా పాలనాధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల సూచనల మేరకు రుణాల వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. మొండి బకాయిలపై దృష్టి సారిస్తాం. వచ్చే నెలలో క్లస్టర్ లెవల్‌లో సభ్యులకు పొదుపులు, అప్పులు, తిరిగి చెల్లింపుల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించనున్నాం. క్రమం తప్పక చెల్లించిన వారికే ప్రభుత్వపరంగా వడ్డీలేని రుణం అర్హత కలుగుతుందనే విషయాన్ని వివరించి సమాయత్తం చేసే పనిలో ఉన్నాం. ముఖ్యంగా సభ్యులు తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లిస్తేనే వారికి పూర్తి స్థాయిలో ప్రయోజనం ఉంటుంది. రామకృష్ణ, స్త్రీనిధి ప్రాంతీయ మేనేజర్

# నకిలీ వెంచర్లు.. అడ్డగోలు వసూళ్లు!

నల్గొండ: ఉమ్మడి జిల్లాలోని హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై స్థిరాస్తి సంస్థలు కొత్త దందాకు తెరతీశాయి. నకిలీ సంస్థల పేరుతో వెంచర్లు నిర్మిస్తున్నామని, తక్కువ ధరకు ప్లాట్‌లను అమ్ముతున్నామంటూ సామాన్యులను బురిడీ కొట్టిస్తున్నాయి. ఈ వ్యవహారంలో వారి నుంచి రూ.కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడుతున్నాయి. ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన గోల్డెన్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పేరుతో నకిలీ కంపెనీని ప్రారంభించి ఒక్కొక్కరి వద్ద రూ.10 లక్షలు వసూలు చేశారు. ఈ వ్యవహారంలో ప్లాట్ కొన్నవారిని నమ్మించేందుకు ముందు తేదీల్లో చెక్కులు ఇస్తుండటం కొసమెరుపు. దీంతో వినియోగదారులు ఏడాది తర్వాత ప్లాట్‌కు డబ్బులు ఇవ్వకున్నా చెక్కులు ఇచ్చారన్న నమ్మకంతో కొనుగోలు చేస్తున్నారు. బంధువులు, స్నేహితులతోనూ కొనుగోలు చేయిస్తున్నారు. ఇలా ఇతరులను కొనుగోలు చేస్తే వారికి 10 నుంచి 15 శాతం వరకు కమీషన్ ఇస్తున్నారు. ఇలా రెండు మూడు నెలల పాటు కమీషన్ ఇచ్చి ఆ తర్వాత అందుబాటులో ఉండకపోవడంతో అప్పుడు గానీ మోసపోయామని బాధితులు గమనించడం లేదు. చౌటుప్పల్, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో ఈ దందా ఎక్కువగా సాగుతోంది. కొన్ని చోట్ల జాతీయ రహదారులపై ఉన్న వెంచర్లను చూపించి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.

రూ.10 లక్షలతో మా వెంచర్‌లో ప్లాట్ కొనుగోలు చేయండి. ఏడాది తర్వాత మీరు కొన్న ప్లాట్ మాకు ఇచ్చి మీరిచ్చిన రూ.10 లక్షలకు తోడు, ఇంకో రూ.10 లక్షలు మొత్తంగా రూ.20 లక్షలు తీసుకెళ్లండి. అంటూ ఉమ్మడి జిల్లాలో ఇటీవల కొన్ని ముఠాలు జోరుగా దందా చేస్తున్నాయి. సుమారు 150 మందిని మోసం చేసి రూ.4.50 కోట్ల వరకు స్వాహా చేసిన ఇలాంటి ఓ ముఠాను ఇటీవలే నల్గొండ ఎస్పీ అపూర్వరావు ఆధ్వర్యంలో పట్టుకొని భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు.

చిట్యాల పురపాలిక పరిధిలోని ఓ స్థిరాస్తి సంస్థ 20 ఎకరాల్లో వెంచర్ వేస్తున్నామని, ప్రస్తుతం రూ.5 లక్షలతో ప్లాట్ కొనుగోలు చేస్తే వచ్చే ఏడాది రెట్టింపుగా రూ.10 లక్షలు ఇస్తామని చాలా మంది వద్ద సుమారు రూ.2 కోట్ల వరకు వసూలు చేసినట్లు సమాచారం. వెంచర్ నిర్మిస్తామని చెబుతున్న ప్రాంతంలో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని తెలిసింది.

పెద్దల అండనకిలీ కంపెనీల వ్యవహారంలో చాలా చోట్ల ముఠాలకు పెద్దల అండ ఉంటోందన్న వాదనలున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగమూ కొన్ని చోట్ల వత్తాసు పలుకుతోందన్న విమర్శలున్నాయి. చౌటుప్పల్ శివారులో జాతీయ రహదారిపై ఓ స్థిరాస్తి సంస్థ భారీ విస్తీర్ణంలో వెంచర్ నిర్మిస్తుండగా...అక్కడ ఎలాంటి అనుమతులు లేకుండానే ఇప్పటికీ 60 శాతం మేర ప్లాట్ల అమ్మకం పూర్తయిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ఇక్కడ పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది, అధికారులు స్థానిక స్థిరాస్తి సంస్థతో 'మాముళ్లు'గా ఉండటంతో సామాన్యులకు నష్టం కలుగుతోంది. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మండలాల్లో ఇప్పటికే అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా స్థిరాస్తి సంస్థలు వెలిశాయి. ఇందులో 80 శాతం వాటికి ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం. ఇప్పటికే ఇలాంటి నకిలీ సంస్థలపై పోలీసులు దృష్టి సారించగా...త్వరలోనే మరిన్ని స్థిరాస్తి సంస్థల లీలలు వెలుగులోకి రానున్నాయి.

# దండుకుంటారు.. పంచుకుంటారు

ఖమ్మం : ఖమ్మంలోని రోటరీనగర్‌లో ఓ అపార్టుమెంట్‌లో స్థానికుడొకరు డబుల్ బెడ్ రూం ఫ్లాట్ కొన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు డాక్యుమెంట్ కోసం దస్తావేజు లేఖరి(డాక్యుమెంట్ రైటర్)ని సంప్రదించారు. డాక్యుమెంట్‌కు అవసరమైన పత్రాల కోసం రూ.700 వరకు వెచ్చించారు. డాక్యుమెంటు సిద్ధం చేసిన దస్తావేజు లేఖరికి రూ. 3వేలు ఇవ్వాల్సి ఉంటుందని భావించారు. డాక్యుమెంటు కోసం ఏకంగా రూ. 25వేలు అడగటంతో కంగుతిన్నారు. చేసేదేమీ లేక దస్తావేజు లేఖరి అడిగినంత చెల్లించారు.

నూతన గృహాలు, ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ రుసుములు అమాంతం పెరగటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడుతోంది. మరోవైపు దస్తావేజు లేఖరుల వైఖరితో మరిన్ని తిప్పలు తప్పటం లేదు. రిజిస్ట్రేషన్లకు అవసరమయ్యే డాక్యుమెంట్లకు ధరలు నిర్ణయించి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నా పట్టించుకునేవారు కరవయ్యారు. సర్కారుకు చలానాలు కడుతున్నా.. నిబంధనల ప్రకారం దస్తావేజు లేఖరులకు సొమ్ము చెల్లిస్తున్నా ఖాళీ స్థలం, ఫ్లాట్లు ఇలా ఒక్కో రిజిస్ట్రేషన్‌కు ఒక్కో ధర నిర్ణయించి దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

శాసిస్తున్న దస్తావేజు లేఖరులు..

ఖాళీ స్థలాలు, భవనాలు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్ల క్రయవిక్రయాలు, మార్ట్‌గేజ్ తదితర రిజిస్ట్రేషన్లు సాగుతుంటాయి. ఇందుకోసం ప్రభుత్వా



నికి చలానాలు చెల్లించాల్సి ఉంటుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పదకొండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటిలో రోజుకు సగటున 150- 200 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. ఉభయ జిల్లాల్లో 300 మంది వరకు దస్తావేజు లేఖరులు ఉన్నారు. రిజిస్ట్రేషన్లకు అవసరమయ్యే డాక్యుమెంట్లు సిద్ధం చేసే దస్తావేజు లేఖరులు ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అపార్ట్‌మెంట్లలో డబుల్ బెడ్ రూం ఫ్లాట్లకు రూ. 25వేలు, 3బీహెచ్‌కే ఫ్లాట్లకు రూ. 35వేలు, ఖాళీ స్థలానికి రూ. 10వేలు, ఇండిపెండెంట్ ఇంటికి రూ. 15వేల చొప్పున దండుకుంటున్నారని సమాచారం. ఉదాహరణకు రిజిస్ట్రేషన్ సమయంలో ఒక భవనం ప్రభుత్వ నిర్దేశిత ధర విలువ సుమారు రూ. 30 లక్షలు అనుకుంటే.. రిజిస్ట్రేషన్ ఛార్జీలు కాకుండా దస్తావేజు లేఖరులు రూ. 30వేలను అదనంగా దండుకుంటున్నారు. ఏమైనా లోపాలుంటే అడిగినంత చెల్లించుకోవాల్సిందే. లేనిపక్షంలో డాక్యుమెంట్లు సిద్ధం చేసేది లేదని తేల్చి చెబుతున్నారు. గతంలో అన్నిరకాల దస్తావేజులు సిద్ధం చేసేందుకు రూ. 5వేలు మాత్రమే తీసుకునేవారని, ఇప్పుడు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని పలువురు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వసూళ్లలో అధికారులు, సిబ్బందికి వాటా!

గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోకి దస్తావేజు లేఖరులు రావొద్దని ఆంక్షలు విధించారు. రిజిస్ట్రేషన్ కావాలనుకునేవారు స్వయంగా డాక్యుమెంట్ తయారుచేసుకునేందుకు ఆన్‌లైన్‌లో సులువైన ప్రక్రియ ఉంది. దీనిపై అవగాహన లేకపోవటంతో దస్తావేజు లేఖరులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదనుగా డాక్యుమెంటు రైటర్లు అడ్డంగా దోచుకుంటున్నారు. వీరిని ఆయా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందే పెంచిపోషిస్తున్నారన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. వసూళ్లలో వాటా లభిస్తుండటమే దీనికి కారణమని తెలుస్తోంది. ఖమ్మం నగరంలో ఈ తరహా దందా క్రమేణా పెచ్చుమీరుతోంది. డాక్యుమెంటు రైటర్ల లేకుండా ఒక్క రిజిస్ట్రేషన్ కావడం లేదంటే అతిశయోక్తి కాదు. గతేడాది వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేసి ముగ్గురు సబ్ రిజిస్ట్రార్లు సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ వ్యవహారంలో డాక్యుమెంటు రైటర్లు తెరవెనుక పాత్ర పోషించారనే ఆరోపణలున్నాయి. డాక్యుమెంట్ రైటర్ల దందాపై ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్‌ను వివరణ కోరేందుకు సంప్రదించగా ఆయన స్పందించలేదు.

# మండుతున్న ఎండలు.. ఎండుతున్న పైర్లు

వైరా : జోరుగా వానలు కురవాల్సిన ఆగస్టులో మండుటెండలు కాస్తున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వాగులు, వంకలు వెలవెలబోతున్నాయి. జలాశయాల్లో నీటిమట్టం క్రమేణా తగ్గుతోంది. సాధారణం కంటే వర్షపాతం అత్యల్పంగా నమోదవుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వర్షాధార పంటలు చేతికందుతాయా అనే మీమాంస నెలకొంది. ఖమ్మం జిల్లాలో ఆగస్టులో సాధారణ వర్షపాతం 22.49 సెం.మీ. కాగా ఇప్పటివరకు 6.27 సెం.మీ. మాత్రమే కురవటం గమనార్హం. భద్రాద్రి జిల్లాలో కాస్త మెరుగైన పరిస్థితులు ఉన్నాయి. సాధారణ వర్షపాతం 27.18 సెం.మీ. కాగా ఇప్పటివరకు 14.27 సెం.మీ. వర్షపాతం నమోదైంది.తిరోగమన దిశలో నీటిమట్టంజలాశయాల్లో నీటిమట్టం క్రమేణా తగ్గుతోంది. మరోవైపు పంటల సాగుతో నీటి వినియోగం గణనీయంగా పెరుగుతోంది. వైరా జలాశయం ఆయకట్టు పరిధిలో సుమారు 25వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. పాలేరు జలాశయం ఆయకట్టు పరిధిలో సుమారు 19 వేల ఎకరాలు, లంకాసాగర్ ఆయకట్టు పరిధిలో 10వేల ఎకరాలు, పెదవాగు ఆయకట్టు పరిధిలో 10వేల ఎకరాల్లో వరితో పాటు ఇతర పంటలు సాగవుతున్నాయి. అన్ని జలాశయాల్లోనూ నీటిమట్టం తిరోగమన దిశలో ఉంది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయి.ఖమ్మం జిల్లాలో బోనకల్లు, రఘునాథపాలెం, కామేపల్లి, తల్లాడ, సత్తుపల్లి మండలాల్లో వంద మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా వర్షపాతం నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెంలో చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి, అశ్వాపురం మండలాల్లో 200 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదవటం గమనార్హం.

# భవనాలు భద్రమేనా?



ఖమ్మం : మణుగూరులో ఏర్పడిన భూకంపం అనేక ఆలోచనలను రేకెత్తిస్తోంది. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూమి లోపల ఏర్పడిన పగుళ్లతో భూకంపాలు సంభవిస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భవిష్యత్తులోనూ భూ ప్రకంపనలు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదావరి పరివాహక పట్టణాల్లో భవనాల సామర్థ్యంపై అనుమానాలు ఏర్పడుతున్నాయి. ఇటీవల వారం వ్యవధిలో రెండు పర్యాయాలు భూకంపం సంభవించిన విషయం విదితమే. భవనాల నిర్మాణాలు భూకంపాలకు తట్టుకుంటాయా? లేదా? అనే అనుమానాలు కలుగుతున్నాయి.

పాత పద్ధతినే నిర్మాణాలు

జిల్లాలో గోదావరి పరివాహక పట్టణాల్లో చాలావరకు పునాది లోతు తవ్వకుండానే పిల్లర్లు, పుటింగులతో భవనాలు నిర్మిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈవిధంగా భవనాల నిర్మాణం జరుగుతోంది. మూడు, నాలుగంతస్తుల భవనాలకు సైతం పునాది ఎక్కువ లోతు లేకుండా, పిల్లర్లు వేసి సాధారణ పద్ధతిలో నిర్మిస్తున్నారు. పునాది గట్టిగా లేక భూకంపాలు సంభవించిన సమయంలో నష్టం వాటిల్లే అవకాశముందనే వాదనలు వ్యక్తమవుతున్నాయి.

పునాది లోతు లేకుండా, పిల్లర్లతో భవనాలు నిర్మించేందుకు రెండు అంతస్తుల వరకు అయితే ఎటువంటి నష్టం ఉండదని ఆర్అండ్‌బీ శాఖ అంచనా వేస్తుంది. భూకంపం తీవ్రత 5 పైన ఉంటేనే భవనాలకు నష్టం వాటిల్లుతుంది. రెండు పర్యాయాలు సంభవించిన భూకంపం 3.6 నమోదుతో స్వల్ప ప్రభావం చూపింది. అయితే ఇక నుంచి కొత్తగా రెండు అంతస్తులు పైన ఎత్తులో నిర్మించే భవనాలను భూకంపం తీవ్రతను అంచనా వేసి ఎక్కువ లోతులో పునాదని తవ్వి, కాంక్రీటు సామర్థ్యం, 20, 30 ఎం.ఎం. ఇనుమును వినియోగించి సివిల్ ఇంజనీరింగ్ సూచనలతో నిర్మించాలి. రెండు అంతస్తుల లోపు భవనాలను సైతం పాత పద్ధతికి స్వస్తి చెప్పి భూకంపం తీవ్రతను తట్టుకునేలా నిర్మించాల్సిన అవసరం ఉంది.

# రైతుల సేవకు పాలకులేరీ?



ఖమ్మం : రైతులకు మెరుగైన సేవలు అందించి వారికి అండగా నిలిచేందుకు ఏర్పాటైన వ్యవసాయ మార్కెట్ కమిటీలు పాలకవర్గాలు లేక వెలవెలబోతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో మొత్తం 14 మార్కెట్లకు కేవలం నాలుగింటికే పాలకవర్గాలు ఉండటం విశేషం. భద్రాద్రి కొత్తగూడెంలోని ఆరింటికీ కమిటీలు లేవు. ఖమ్మం జిల్లాలో ఎనిమిది మార్కెట్లకు నాలుగింటికి మాత్రమే పాలకవర్గాలు ఉన్నాయి. దమ్మపేట లాంటి మార్కెట్‌కు ఐదేళ్ల నుంచి పాలకవర్గం లేదు. కొత్త కమిటీకి కనీసం ప్రతిపాదనలు లేవు. సుదూర ప్రాంతంలో ఉన్న మార్కెటింగ్ శాఖ వరంగల్ జేడీ దీనికి ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు. పాలకవర్గాలు లేకపోవటంతో పది మార్కెట్లు ప్రత్యేక అధికారుల పాలనలోనే ఉన్నాయి. ప్రస్తుతం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు జిల్లా మార్కెటింగ్ అధికారిగా పనిచేస్తున్న ఎంఏ అలీం.. ఈ రెండు పదవులతో పాటు ఏకంగా ఆరు మార్కెట్లకు ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

పంట చేతికొచ్చే సమయంలో ఇక్కట్లు

వానాకాలం సీజన్‌కు సంబంధించిన పంట ఉత్పత్తులు అక్టోబరు నుంచి చేతికొస్తాయి. ఆ సమయంలో మార్కెట్ల అవసరం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాలకవర్గాలు ఉంటే తమకు మేలు జరుగుతుందనేది రైతుల అభిప్రాయం. అలాగే కనీస మద్దతు ధర సైతం లభిస్తుందనే ఆశిస్తారు. దళారుల బారి నుంచి రైతులు బయట పడాలంటే మార్కెట్లు బలంగా ఉండాలి. ఒక్కో అధికారికి ఇప్పటికే విధులు భారంగా మారినప్పటికీ వాటికి అదనంగా మార్కెట్ల ప్రత్యేక అధికారి బాధ్యతలూ కట్టబెట్టడంతో పెద్దగా ప్రయోజనం ఉండదని రైతులు భావిస్తున్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వ పథకాలు సకాలంలో తమకు అందే పరిస్థితి ఉండదంటున్నారు.

పీసా చట్టంతో...

ములుగు జిల్లాకు చెందిన కొంతమంది పీసా చట్టం కింద కోర్టును ఆశ్రయించటంతో ప్రస్తుతం ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉంది. ఏజెన్సీ ప్రాంతంలోని పలు వ్యవసాయ మార్కెట్లకు ఇప్పుడు పాలకవర్గాల ఏర్పాటులో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. గిరిజనులతో కమిటీలు ఏర్పాటు చేసే విషయంలో సైతం జాప్యం జరుగుతోంది.

ప్రతిపాదనలు పంపినా...

ఏన్కూరు వ్యవసాయ మార్కెట్‌కు ఐదేళ్ల నుంచి కూడా పాలకవర్గం లేదు. మూడేళ్ల కిందట నూతన పాలకవర్గం ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు పంపినా ఇంత వరకు కొత్త కమిటీని ఏర్పాటు చేయలేదు. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం పదవీ కాలం ఇటీవల ముగిసింది. నూతన కమిటీకి ప్రతిపాదనలు పంపించారు. ఇంతవరకు అనుమతి లభించలేదు. మిగతా చోట్ల..చర్ల, కొత్తగూడెం, దమ్మపేట, భద్రాచలం, కల్లూరు, సత్తుపల్లి, మద్దులపల్లి మార్కెట్లకు కొత్త కమిటీలకు సంబంధించి ఇంతవరకు ప్రతిపాదనలు లేవు.పాలకవర్గాల ఏర్పాటు అంశం ప్రభుత్వ నిర్ణయం. రైతులకు మార్కెట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. పంట కొనుగోళ్లకు వచ్చినప్పుడు మద్దతు ధర కల్పించే విషయంలోనూ, మౌలిక వసతుల కల్పనలోనూ చొరవ చూపుతాం.ఎంఏ అలీం, జిల్లా ఇన్‌ఛార్జి మార్కెటింగ్ శాఖ అధికారి, ఖమ్మం

# కాంగిరేసులో నువ్వా..నేనా!

భూపాలపల్లి : ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం ఊహించని విధంగా పోటీ నెలకొంది. 12 నియోజకవర్గాల్లో ఏకంగా 98 మంది తమకే టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. అధిష్ఠానం ఆశీస్సులు వీరిలో ఎవరికి ఉంటాయనేది ఆసక్తిగా మారింది. మరోవైపు హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సమావేశం జరిగింది. దీంతో ఆశావహులందరూ గాంధీ భవన్‌కు వెళ్లారు. ప్రతి నియోజకవర్గానికి మూడేసి పేర్లు ఖరారు చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల వారీగా దరఖాస్తు చేసుకున్న నాయకుల జాబితా విడుదల చేశారు. టీపీసీసీ నాయకుల అంచనాలకు మించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పోటీ తీవ్రతరమైంది.ఇదీ పరిస్థితి.. వర్ధన్నపేటలో అత్యధికంగా 18 మంది పోటీ పడుతున్నారు. కేఆర్.నాగరాజు, నమిండ్ల శ్రీనివాస్, సిరిసిల్ల రాజయ్య, పరంజ్యోతి, జడ్సన్ తదితరులున్నారు. అత్యల్పంగా భూపాలపల్లి, నర్సంపేటలో ఇద్దరు, ములుగులో ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. మిగిలిన తొమ్మిది నియోజకవర్గాల్లో టిక్కెట్లు ఆశించే వారి సంఖ్య భారీగా ఉంది. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి 11 మంది దరఖాస్తు చేశారు. ఇందిర, సాంబయ్య, అమృతరావు, స్వామి తదితరులున్నారు. పాలకుర్తిలో చివరి సమయంలో దరఖాస్తులు పెరిగాయి. 12 మంది నాయకులు పోటీ పడుతున్నారు. స్థానికేతరులు ఎక్కువగా ఉన్నారు.వరంగల్ పశ్చిమలో ఆశావహుల సంఖ్య పెరిగింది. ఇక్కడ 11 మంది ఉన్నారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి మాత్రమే అనుకున్నారు. చివరి సమయంలో పోటీ పెరిగింది. సాగరికరావు, ప్రభాకర్‌రెడ్డి రంగంలోకి దిగారు. వరంగల్ తూర్పులో 8 దరఖాస్తులు వచ్చాయి. మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, డాక్టర్ కత్తి వెంకటస్వామి, టీపీసీసీ ముఖ్య నాయకుడు అజ్మతుల్లా, మాజీ ఉపమేయర్ రవీందర్ పోటీ పడుతున్నారు. జనగామలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, ఆయన కోడలు పొన్నాల వైశాలీ దరఖాస్తు చేశారు. తనకు ఇవ్వకపోతే కోడలికి ఇవ్వాలని పొన్నాల పట్టు బట్టే అవకాశాలున్నాయి. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, పొన్నాల మధ్య పోటీ ఉంది.ములుగు సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క ఒక్కరే అనుకున్నారు. పూర్ణిమా, రాజునాయక్ దరఖాస్తు చేశారు.భూపాలపల్లి నుంచి తొలుత గండ్ర సత్యనారాయణరావు ఒక్కరి పేరే వినిపించింది. డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి రేసులోకి వచ్చారు. నర్సంపేట నుంచి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మేకల వీరన్న యాదవ్ పోటీ పడుతున్నారు. పరకాల నుంచి 7 దరఖాస్తులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, ఇనగాల వెంకట్రామిరెడ్డితో పాటు మరో ఐదుగురు పోటీ పడుతున్నారు. మహబూబాబాద్ నుంచి 8 దరఖాస్తులు వచ్చాయి. మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్, డాక్టర్ మురళినాయక్, బెల్లయ్యనాయక్, జడ్పీ మాజీ ఛైర్మన్ ధన్వంతి, నూనవత్ రాధ పోటీ పడుతున్నారు. డోర్నకల్ నుంచి 5 దరఖాస్తులు వచ్చాయి. డాక్టర్ రామచంద్రునాయక్, నెహ్రూ మాలోతు, బెల్లయ్యనాయక్, భూపాల్‌నాయక్, దేవేందర్ నాయక్ ఉన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గింపుతో ఉపశమనం

ఖమ్మం : తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న వేళ మహిళలను ఆకర్షించేందుకు గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 200 కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. కొత్త ధరలు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు కలిగిన వారికి సిలిండర్ ధర రూ. 400 తగ్గుతుంది. ఇప్పటికే రూ. 200 తక్కువకు సరఫరా చేస్తుండగా తాజా నిర్ణయంతో రూ. 400 తగ్గనుంది. వంట గ్యాస్ సిలిండర్ ధర తగ్గించటంపై వినియోగదారుల్లో హర్షం వ్యక్తం అవుతున్నా ఎన్నికలు ముగిసిన తర్వాత మళ్లీ ధరలు పెంచుతారనే సందేహం వెలిబుచ్చుతున్నారు. ఖమ్మంలో 14.2 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ. 934కి లభ్యం కానుంది.

ధరల పెరుగుదల ఇలా..

2022 ఏప్రిల్‌లో 14.2 కిలోల డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్ ధర



రూ. 980, ఉండగా 2022 జూన్‌లో రూ. 1,034కి పెరిగింది. ఆగస్టులో రూ. 50 పెంచటంతో రూ. 1,084కి చేరింది. 2023 మార్చి 1 నుంచి మరో రూ. 50 పెంచటంతో రూ. 1134కి ఎగబాకింది. మార్చి నుంచి రూ. 1,134 వద్ద కొనసాగుతున్న సిలిండర్ ధర కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో రూ. 200 తగ్గి రూ. 934కి వినియోగదారులకు అందనుంది. అదే ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు కలిగిన వారికి సిలిండర్‌ను రూ. 734కి పంపిణీ చేస్తారు.

రాయితీ ఎత్తివేత..

జిల్లాలో 34 ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలు ఉండగా నెలకు సగటును 2 లక్షలకు పైగా సిలిండర్లు అమ్ముడుపోతుంటాయి. యూపీఏ హయాంలో వంటగ్యాస్ సిలిండర్ కొనుగోలు చేసిన తర్వాత వినియోగదారు బ్యాంకు ఖాతాకు రాయితీ సొమ్ము జమయ్యేది. ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చాక గ్యాస్ రాయితీని దశల వారీగా ఎత్తేశారు.

# వైద్య విద్యకు వేళాయే..!

భూపాలపల్లి : భూపాలపల్లి పేరు చెబితే వెంటనే గుర్తుకొచ్చేది నల్ల బంగారం(బొగ్గు).. ఒకప్పుడు మారుమూల ప్రాంతమైనా బొగ్గు గనుల ఏర్పాటుతో దశ మారింది.. జిల్లా కేంద్రం కావడంతో మరింత అభివృద్ధికి నాంది పలికింది.. త్వరలోనే నల్ల బంగారు నేలలో వైద్య విద్య అందబోతోంది. జిల్లాకు మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభం కాబోతున్నాయి. అందుకోసం వైద్య కళాశాల అధికారులు సంసిద్ధం అవుతున్నారు. జిల్లా వైద్య కళాశాలలో 100 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో 85 శాతం రాష్ట్ర విద్యార్థులకు, 15 శాతం ఆల్ ఇండియా(నేషనల్) కోటా కేటాయించారు. నీట్ ద్వారా అర్హత సాధించిన విద్యార్థులతో సీట్ల భర్తీ జరుగుతుంది. ఇప్పటికే వైద్య కళాశాలలో 58 మంది రాష్ట్ర విద్యార్థులు, 12 మంది నేషనల్ కౌన్సెలింగ్ ద్వారా ప్రవేశాలు పొందారు. మొత్తం 70 మంది విద్యార్థులు నీట్ అర్హత పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రెండో కౌన్సెలింగ్‌లో మిగతా 30 సీట్లు భర్తీ అయ్యే అవకాశం ఉంది. అలాగే ఇక్కడ ప్రవేశం పొందిన విద్యార్థులు వారికి అనుకూలమైనసీట్లు వస్తే అక్కడికి వెళ్లే వెసులుబాటు ఉంది.

ప్రజలకు మెరుగైన వైద్యం..

వైద్య కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందనుంది. ప్రస్తుతం ఉన్న జిల్లా ఆసుపత్రిలో పడకల సామర్థ్యాన్ని పెంచుతారు. అలాగే మరో ఆసుపత్రి నిర్మించనున్నారు. జిల్లా ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే మంచి వైద్యం పొందే అవకాశం ఉంటుంది. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తారు. అలాగే చికిత్సలను ఆసుపత్రిలో నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది.

పూర్తికావస్తున్న భవనం..

జిల్లాలో ఏర్పాటు చేసే వైద్య కళాశాల, ఆసుపత్రి, అనుబంధ నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ. 168 కోట్లు మంజూరు చేసింది. నిర్మాణాల కోసం సింగరేణి వెయ్యి క్వార్టర్ల సమీపంలో 22 ఎకరాల స్థలాన్ని అధికారులు ఎంపిక చేశారు. ప్రస్తుతం అందులో కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నారు. వైద్య కళాశాల భవన సముదాయం నిర్మాణం వేగంగా జరుగుతోంది. మొదటి ఏడాది తరగతుల నిర్వహణకు కావల్సిన మూడు విభాగాల పనులు పూర్తిచేసి కళాశాల నిర్వహణకు అప్పగించారు. భవనం పూర్తయ్యే వరకు విద్యార్థుల వసతి కోసం జిల్లా ఆసుపత్రి సమీపంలోని సింగరేణి రామప్ప క్వార్టర్లను కేటాయించారు.

30 మంది బోధనా సిబ్బంది..

వైద్య విద్యార్థులకు తరగతుల బోధనకు ఆచార్యుల నియామకాలు ఇప్పటికే పూర్తిచేశారు. ప్రస్తుతం ప్రిన్సిపల్, ముగ్గురు ప్రొఫెసర్లు, ఏడుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 20 మంది సహాయక ప్రొఫెసర్ల నియామకం జరిగింది. మొత్తం సుమారు 62 పోస్టులకు ప్రస్తుతం 30 మంది నియామకం జరిగింది. రెండో సంవత్సరానికల్లా దశలవారీగా బోధనా సిబ్బంది నియామకం చేపట్టనున్నారు.

సకలం సిద్ధం...

సెప్టెంబరు మొదటి వారంలో వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి సంవత్సరం అనాటమీ, ఫిజియాలజీ, బయో కెమిస్ట్రీ తదితర తరగతులు నిర్వహిస్తారు. మొదటి ఏడాది దాదాపు వైద్య కళాశాలలోనే తరగతులు ఉంటాయి. రెండో ఏడాది నుంచి తరగతులతో పాటు ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలపై శిక్షణ ఉంటుంది. చికిత్స శిక్షణ కోసం కళాశాలకు అనుబంధంగా జిల్లా ఆసుపత్రి, సింగరేణి ఆసుపత్రిని వినియోగించుకుంటారు. ల్యాబ్ గదులను సిద్ధం చేస్తున్నారు. అలాగే పరికరాలను తెప్పిస్తున్నారు.

అన్ని సౌకర్యాలు కల్పిస్తాం..-రాజు దేవ్డే, ప్రిన్సిపల్,వైద్య కళాశాల

త్వరలోనే వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభిస్తాం. డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) ఆదేశాల మేరకు సెప్టెంబర్ మొదటి వారంలో తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాం. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తాం. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

## స్థలం వదలరు.. నిబంధనలు పాటించరు

ఖమ్మం : గడ్డపోతారం పారిశ్రామికవాడలోని ఓ రసాయన పరిశ్రమలో ఇటీవల అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక శకటం లోనికి వెళ్లేందుకు స్థలం లేదు. పక్కనే ఉన్న మూతపడిన పరిశ్రమ నుంచి వెళ్లి మంటలార్పారు. ఐడీఏ బొల్లారంలోని రసాయన పరిశ్రమ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పరిశ్రమ భవనాలు, ప్రహరీకి మధ్య ఖాళీ స్థలం లేకపోవడంతో.. పక్క పరిశ్రమకు సంబంధించిన ప్రహరీని కూల్చివేశారు. అగ్నిమాపక దళాలు, పరిశ్రమ వర్గాలు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. పారిశ్రామికవాడల్లో అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. అగ్నిప్రమాదం చోటుచేసుకుంటే మంటలార్పే వాహనాలు భవనాల చుట్టూ తిరిగేలా స్థలాలు వదలడం లేదు. హెచ్ఎండీఏ నిబంధనలు పాటించకున్నా.. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా అగ్నిమాపకశాఖ, కర్మాగారాల భద్రతా విభాగం, పంచాయతీరాజ్ శాఖల మధ్య సమన్వయం కొరవడింది. యాజమాన్యాలు నిబంధనలకు



తిలోదకాలు ఇస్తున్నా.. అధికారులు పట్టించుకోని తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఇవీ పాటించాల్సినవి

ప్రమాదాల నివారణకు పరిశ్రమలోని ప్రతి బ్లాక్‌కు వెళ్లేందుకు రహదారి ఉండాలి. పరిశ్రమ ఏర్పాటు సమయంలో అగ్నిమాపక శాఖ నుంచి నిరభ్యంతర పత్రం పొందాలి. భవనం, ప్రహరీకి మధ్య కనీసం తొమ్మిది అడుగుల ఖాళీ స్థలం ఉండాలి. ఎప్పుడైనా అగ్నిప్రమాదం చోటుచేసుకుంటే మంటలార్పేలా నీటి నిల్వలు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన తర్వాతే అనుమతి ఇవ్వాలి.

సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తాం-జన్యానాయక్, అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి

కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమలు విధిగా హెచ్ఎండీఏ నిబంధనలు పాటించాలి. పాత పరిశ్రమలు ప్రస్తుతమున్న పరిస్థితిని మార్చాలనే ఆదేశాలు రాలేదు. అగ్ని ప్రమాదాల సమయంలో మంటలు ఆర్పటానికి ఇబ్బంది కలుగుతోంది. సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

## పోడు భూములకు పొద్దుపొడుపు

ఖమ్మం :: 'రాష్ట్రంలో పోడు భూముల సమస్యకు ముగింపు పలకాలని నిర్ణయించాం. ఈనెలాఖరులోగా ఎమ్మెల్యేల సమక్షంలో గిరిజనులకు పంపిణీ చేస్తాం. ఇకపై అటవీ భూములను ఆక్రమించ బోమని వారి నుంచి గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, ఆ గ్రామ గిరిజన పెద్దలు, అఖిలపక్ష నాయకుల సమక్షంలో సంతకాలు తీసుకున్న తర్వాతే పట్టాలు అందిస్తాం'

ఇటీవల శాసనసభలో సీఎం కేసీఆర్

అటవీ భూమలే ఆధారంగా సాగు చేసుకుని జీవిస్తున్న గిరిజనులకు పట్టాలు అందించేలా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే జిల్లాల్లో ఆ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు. తుది జాబితాకు మెరుగులు దిద్దుతున్నారు. పేర్లు, విస్తీర్ణం, ఇతర వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాగానే పంపిణీకి పట్టాలు సిద్ధం చేస్తామని చెబుతున్నారు. అటవీ భూములను చదును చేసుకుని సాగు చేసుకుంటున్న గిరిజనులు పట్టా కావాలంటూ అర్జీ చేసుకోవాలని అధికారులు కోరారు. 2021 సెప్టెంబరులో మొదలుపెట్టి దాదాపు మూడునెలల పాటు ఆన్‌లైన్‌లో వీటిని స్వీకరించారు.

సిద్దిపేటలో..సిద్దిపేట జిల్లాలో 246 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో ఒక్క అర్హుడు కూడా లేరని అధికారులు తేల్చారు. సమర్పించిన వారిలో కేవలం తొమ్మిది మంది మాత్రమే గిరిజనులు కావడం విశేషం. వారూ దరఖాస్తు చేశారేగానీ సాగు చేయడం లేదు. దీంతో ఈ జిల్లాలో దరఖాస్తు చేసినోళ్లంతా పోడు పట్టాలు అందుకునేందుకు అనర్హులేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో తొలుత 6,648 ఎకరాల్లో సాగులో ఉన్నట్లు దరఖాస్తుదారులు పేర్కొన్నారు. సర్వే చేస్తే ఆ విస్తీర్ణం 3,451 ఎకరాలేనని తేలింది. చివరకు 1,770 ఎకరాల్లో



మాత్రమే అర్హులు సాగు చేసుకుంటున్నట్లు గుర్తించారు. మెదక్ జిల్లా నుంచి 4,015 మంది దరఖాస్తు చేయగా, అందులో గిరిజనుల సంఖ్య 1,061 మాత్రమే. పలు దశల్లో విచారణ చేసి చివరకు 180 మందిని అర్హులుగా తేల్చారు. వికారాబాద్ జిల్లాలోనయితే ఏకంగా 10,605 ఎకరాల్లో సాగులో ఉన్నట్లు చూపారు. చివరకు 492 ఎకరాల్లో మాత్రమే అర్హులున్నట్లు విచారణలో వెల్లడైంది.

దశలవారీగా వడపోత

ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేశాక, తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితిని అధికారులు పరిశీలించారు. ఏ మేరకు అటవీ భూముల్లో సాగులో ఉన్నారనే విషయాలను సర్వే చేసి గుర్తించారు. చాలా మంది గిరిజనేతరులు దరఖాస్తులు చేసుకున్నట్లు తేల్చారు. వీరు అనర్హులయినప్పటికీ వారి పేర్లు, సాగులో ఉన్న విస్తీర్ణం తదితర సమాచారాన్ని సేకరించారు. కొందరు అర్హులైనప్పటికీ తక్కువ సాగులో ఉన్నా ఎక్కువ ఉన్నట్లు దరఖాస్తుల్లో పేర్కొన్నారు. కొందరు గిరిజనులు దరఖాస్తు చేసినా వారు కాస్తులో లేరు. ఇవన్నీ అంశాలన్నీ సర్వేలో బహిర్గతమయ్యాయి. ఆ తర్వాత అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పక్కాగా ఆధారాలు సేకరించి అర్హులను ఎంపిక చేశారు. ఇందులో భాగంగా గ్రామ సభలూ నిర్వహించారు.

# చరిత్ర ఘనం.. దాతలపైనే ఆధారం



ఖమ్మం : వంద ఎకరాలకు పైగానే భూములున్నా ఆ ఆలయంలో ధూపదీప నైవేద్యాలకు దాతలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. కారణం ఆలనాపాలనా చూసేవారు లేకపోవడమే. బాధ్యులు ఎవరూ లేకపోవడంతో అభివృద్ధి సైతం కుంటుపడింది. ఏ ఆలయం లోనైనా ఉత్సవాలు, ఇతరత్రా కార్యక్రమాలు ఘనంగా జరగాలంటే సమష్టి కృషి అవసరం. వచ్చే ఆదాయాన్ని సక్రమంగా ఖర్చు చేయడంతో పాటు ఆదాయ వనరులను పెంపొందించుకోవాల్సి ఉంటుంది. కానీ వీటన్నింటికి దూరం నర్సాపూర్‌లోని లక్ష్మీనారాయణస్వామి ఆలయం.

విరాళాలు ఇచ్చినా..

పట్టణంలోని శివాలయ వీధిలో వెలిసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయానికి వెయ్యేళ్ల చరిత్ర ఉంది. 16 స్తంభాలతో రుస్తుంపేట, నల్లవల్లి దేశ్‌ముఖ్‌లు నిర్మించారని చరిత్ర. క్రమంగా పురాతన ఆలయం శిథిలమవగా స్థానికుల విజ్ఞప్తి మేరకు బీవీఆర్ఐటీ కళాశాల యాజమాన్యం ముందుకొచ్చి రూ.30లక్షలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. కానీ ఆలయ నిర్వహణ నుంచి నిత్యపూజల వరకు దాతలే ఆధారం. కార్యక్రమం ఏదైనా చేపట్టాలంటే కళాశాల యాజమాన్యమే ముందుకు రావాల్సి వస్తోంది. ఎంతోమంది విరాళాలు ఇచ్చినా చర్యలు శూన్యం.

148 ఎకరాల మేర..

ఆలయానికి మెదక్ మార్గంలోని సీతారాంపూర్ సమీపంలో, సంగారెడ్డి మార్గంలో జాతీయ రహదారిని ఆనుకొని 148 ఎకరాల భూములు ఉన్నాయి. ఇవి రూ.కోట్లు విలువ చేస్తాయి. ఆలయం దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్నా పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోంది. భక్తులకు సౌకర్యాలు కరవయ్యాయి. కనీస అవసరాలను సైతం గుర్తించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవో నియామకమూ చేపట్టలేదు. రెండేళయినా పాలకమండలి ఏర్పాటు చేయలేదు. ఆలయ భూముల్లో కొంతమేర కొంతమంది సాగు చేసుకుంటున్నా నయాపైసా చెల్లించడం లేదు. మరికొంత భూమి అన్యాక్రాంతమైంది. పర్యవేక్షణ కొరవడి ఈ రాళ్లు, మొరం, మట్టి, సహజసంపద అంతా కూడా అక్రమార్కులు తరలించుకుపోతున్నారు. మెదక్ మార్గంలో కొంత భూమిని సమీప కాలనీవాసులు శ్మశానవాటికగా మార్చేశారు. ప్రస్తుతం పురపాలిక డంపింగ్ యార్డుగా వినియోగిస్తుండటం గమనార్హం.

ఆదాయానికి అవకాశం

మెదక్, సంగారెడ్డి మార్గాల్లో ఉన్న భూముల్లో దుకాణ సముదాయం నిర్మాణానికి గతంలో ప్రతిపాదించారు. దానికి ఇంతవరకు మోక్షం దక్కలేదు. దేవాదాయ శాఖ కమిషనర్ స్వయంగా సందర్శించి ప్రతిపాదన చేసి ఏళ్లు గడిచాయి. ఆయా స్థలాల్లో దుకాణాలు నిర్మిస్తే ఆలయానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

ప్రకటన ఇచ్చాం: సార శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఈవో

ఆలయానికి పాలకవర్గం ఏర్పాటుకు ప్రకటన ఇచ్చాం. ఎమ్మెల్యే ద్వారా కమిటీ ప్రతిపాదనలు రావాల్సి ఉంటుంది. ఆలయ భూముల్లో దుకాణ సముదాయం, పెట్రోలు బంకు నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు పంపిన విషయం వాస్తవమే. ఆమోదం వస్తే పనులు జరిపిస్తాము.

# అల్పాహారం.. చదువుకు సహకారం



ఖమ్మం : పదో తరగతిలో ఉత్తీర్ణత పెంచేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఉపాధ్యాయులు విద్యార్థులను చదువులో సానబెడుతున్నారు. ఉత్తీర్ణతతోపాటు మంచి జీపీఏ సాధించాలనే పట్టుదలతో ప్రయత్నిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఉదయం, సాయంత్రం సరిపడా స్నాక్స్ అందక పిల్లలు ఆకలితో అలమటిస్తున్నారు. ఎట్టకేలకు వారి ఆకలి కష్టాలకు ప్రభుత్వం తెరదించింది.

ప్రత్యేక తరగతులు ప్రతి విద్యార్థికి ఇచ్చే అల్పాహారం ధరను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున ఖర్చు చేయనున్నారు. జిల్లాలో 148 జిల్లా పరిషత్తు ఉన్నత, ఏడు తెలంగాణ ఆదర్శ పాఠశాలలున్నాయి. జనవరి ఒకటో తేదీ నుంచి ప్రణాళిక అమలు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. బడికి దూరమున్న వారు ఉదయం అల్పాహారం చేయకుండా వస్తున్నారు. వారు మధ్యాహ్న భోజనం వరకు వేచి ఉంటున్నారు. మధ్యాహ్నం భోజనం చేశాక రాత్రికి ఇంటికి చేరే వరకు ఆహారం తీసుకునే పరిస్థితి ఉండడం లేదు. దీంతో వారు నీరసించి అలసటకు గురై చదువుపై దృష్టి సారించడం లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం అల్పాహారం అందించేందుకు నిర్ణయించింది.

మహిళా కార్మికులే..

ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వం ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 1 వరకు 34 రోజులపాటు విద్యార్థులకు అల్పాహారం అందించనుంది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకురాలు శ్రీదేవసేన శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. అల్పాహారంలో అటుకులు, బిస్కెట్లు, అరటిపండ్లు, పల్లిపట్టీలు అందించనున్నారు. నిధులను ఎస్ఎంసీ ఖాతాలో జమచేస్తారు. జిల్లాలో ప్రస్తుతం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ ఇస్తున్నారు. డీఆర్డీఏ నుంచి ఒక్కో విద్యార్థికి రూ.10 విలువైన అల్పాహారాన్ని అందిస్తున్నారు. 20 రోజులుగా జిల్లాలో అమలు చేస్తున్నారు. తాజాగా ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున ఇచ్చేందుకు నిర్ణయించింది. మధ్యాహ్న భోజనం వండిపెట్టే మహిళా కార్మికులే స్నాక్స్ అందించేలా చర్యలు తీసుకోవాలని డీఈవోలకు శ్రీదేవసేన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఐకేపీ మహిళలు స్నాక్స్ అందిస్తున్నారు.

తప్పనున్న ఇబ్బంది

కొత్తగా వచ్చిన ఉత్తర్వుల ప్రకారం వంట నిర్వాహకులు ఇస్తారా.. లేక ఐకేపీ మహిళలకే అప్పగిస్తారా.. అనే విషయంపై జిల్లా అధికారులు నిర్ణయించాల్సి ఉంది. స్నాక్స్ తినడంతో విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణత పొందేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అల్పాహారం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు చాలా ఉపయోగం. చాలామంది విద్యార్థులు 15 నుంచి 20 కి.మీ. దూరం నుంచి వస్తుంటారు. వారు ఇంటికి వెళ్లేవరకు రాత్రి 7 దాటుతోంది. బడిలో స్నాక్స్ ఇస్తే ఎలాంటి ఇబ్బందిలేకుండా ఉంటుందని పలువురు అంటున్నారు.

# బిడ్డ దూరమాయె.. కేసులు భారమాయె!

ఖమ్మం : బిడ్డ చనిపోయిన ఆవేదనతో, గుండెల నిండా దుఃఖంతో గురుకులం వద్దకు వెళ్లాం.. మరణం విషయంలో మాకు చాలా అనుమానాలున్నాయని ప్రశ్నిస్తే.. మాపై కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధిత తల్లిదండ్రులు. ఇదే విషయమై సోమవారం ఉన్నతాధికారులను కలిసేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. సిర్గాపూర్ మండలంలోని గిరిజన బాలికల గురుకులంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని ఈనెల 3న కళాశాలలోని భవనంపై నుంచి పడిపోయింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 5న కన్నుమూసింది. మృతి అనుమానాస్పదంగా ఉండటంతో ఈనెల 10న ఆమె తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు కలిసి సిర్గాపూర్ పయనమయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల్ సమీపంలోనే ఆపేశారు. వాహనాల్లో వెళ్లకుండా అడ్డుకున్నారు. తీవ్రబాధలో ఉన్న వారంతా నడుచుకుంటూనే సిర్గాపూర్ చేరుకున్నారు. అక్కడికి చేరుకునేలోగా భారీ సంఖ్యలో మోహరించిన పోలీసులు వారిని కళాశాలలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. బిడ్డను కోల్పోయి.. సంఘటన ఎందుకు జరిగిందో తెలియక... కన్నీటి పర్యంతమవుతున్న తమపట్ల పోలీసుల తీరు సరిగా లేకపోవడంతో గేటు దూకి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించామని వారు వివరించారు. అదే సమయంలో ఒకరిద్దరు రాళ్లతో గేటును కొట్టడంతో కొంత ధ్వంసం అయ్యిందన్నారు. దానిని చూపి 15 మందిపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని బాధిత తల్లిదండ్రులు ఆవేదనగా ప్రశ్నిస్తున్నారు. తమ బిడ్డ మృతికి కారకులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ అంశమై కంగ్టి సీఐ రాజశేఖర్‌ను అడగ్గా.. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడంతో కేసులు నమోదు చేశామన్నారు.

తరచూ విమర్శలపాలు కొన్ని కేసుల్లో తీరు విమర్శలకు తావిస్తోంది. తాజాగా సిర్గాపూర్ సంఘటనే కాదు..గత నెలలోనూ సంగారెడ్డి పట్టణంలో ఒక హోంగార్డు ఇలాగే ఒక బాధితురాలిని కడుపులో తన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై తమ బంధువు శ్రీనివాస్ చనిపోయినా 14 రోజుల వరకు తమకు ఎందుకు చెప్పలేదంటూ మృతుడి కుటుంబీకులు ఆవేదనగా వస్తే... ఆ హోంగార్డు దారుణంగా వ్యవహరించారు.

## నివాసాల్లో నిర్వాసితులు.. నిరీక్షిస్తున్న అర్హులు!

ఖమ్మం : పేదల సొంతింటి కల నిజం చేసేందుకు సర్కారు గజ్వేల్‌లో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే వీటిని అందించేందుకు మరింత జాప్యం నెలకొననుందన్న ప్రచారం సాగుతోంది. ఎందుకంటే వాటిల్లో ప్రస్తుతం మల్లన్నసాగర్ నిర్వాసితులు తాత్కాలిక నివాసం ఉంటున్నారు. వారికి ఇంటి స్థలాల కేటాయింపుతోపాటు ఇతర ప్యాకేజీ సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఇళ్లను ఖాళీ చేస్తామని వారు పేర్కొంటున్నారు. పంపిణీ కోసం అధికారులు ఇటీవలే అర్హుల జాబితా విడుదల చేశారు. ఎప్పుడు పంపిణీ చేస్తారనే విషయమై ఇంకా స్పష్టత రాలేదు.

ఒక్కో బ్లాక్‌లో..గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పురపాలిక పరిధి పేదలకు పంపిణీ చేసేందుకు ఒక్కో బ్లాకులో పైన అంతస్తులో నాలుగు, కింది భాగంలో నాలుగు చొప్పున మొత్తం 156 బ్లాకుల్లో 1250 ఇళ్లు నిర్మించారు. విద్యుత్తు, రహదారులు, మురుగు కాలువలు, వేడుక మందిరాలు, దుకాణ సముదాయాలు, ప్రార్థన మందిరాలు, తాగునీటి వ్యవస్థ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఇళ్ల పంపిణీకి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు ప్రకటన జారీ చేయడంతో గతేడాది కిందట



దాదాపు 3,500 మంది పేదలు అర్జీలు చేసుకున్నారు. వీటిని అధికారులు బృందాలుగా ఏర్పడి పరిశీలించి నివేదిక ఇచ్చారు. ఎట్టకేలకు ఆ ప్రకారమే అధికారులు 1,150 మంది పేర్లతో జాబితా ప్రకటించారు. ఇందులో చోటు దక్కని వారు ధర్నా, రాస్తారోకోలకు దిగడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని అర్హులైన వారు మరోమారు దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో 700 మందికిపైగా సమర్పించారు. వాటిని పరిశీలించి ఇళ్లను పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం నివాసం ఉంటున్న మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఎక్కడ ఆశ్రయం కల్పిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఎప్పుడు పంపిణీ చేస్తారు? కల ఎప్పుడు నెరవేరుతుందోనని పేదలు ఎదురు చూస్తున్నారు.

అర్హులకు తప్పక న్యాయం చేస్తాం- రాజమౌళి, బల్దియా ఛైర్మన్

ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేయాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయం. ఇందులో భాగంగానే గజ్వేల్‌లో నిర్మించిన వాటిని పంపిణీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. త్వరలోనే తుదిజాబితా సిద్ధం చేసి అర్హులకు పంపిణీ చేస్తాం.

## 'ధరావత్తు'కే పరిమితం.. ఇంకుడు గుంతలపై అలక్ష్యం

భూపాలపల్లి: అడుగంటుతున్న భూగర్భ జలాలను పెంచేందుకు మానవ ప్రయత్నంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఓ ఉద్యమంగా ముందుకు వెళ్తున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్థానిక సంస్థలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలంటూ ప్రభుత్వం ఆదేశించినా భూపాలపల్లి మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఇంటి నిర్మాణం చేసే వారు ఇంటి ఆవరణ, పరిసర ప్రాంతంలో ఇంకుడు గుంతను నిర్మించుకుంటామని మున్సిపాలిటీకి హామీ, రూ.2,500 వరకు ధరావత్తు అధికారులు వసూలు చేస్తున్నారు. నిర్మించేప్పుడు తీసిన ఫోటోలు, ఆధారాలను చూపిస్తే డబ్బులను తిరిగి ఇంటి యజమానులకు చెల్లిస్తారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంత వరకు ధరావత్తు వెనక్కి తీసుకున్న ఇంటి యజమానులే లేకపోవడం ఇంకుడు గుంతల నిర్మాణాలే చేపట్టలేదనటానికి నిదర్శనం.

అవగాహన లేక...భవన నిర్మాణ రుసుం, ఇంకుడు గుంతల ధరావత్తు మొత్తం మున్సిపాలిటీ అధికారులు వసూలు చేస్తున్నారు. ఇంకుడు గుంత నిర్మించుకుంటే కలిగే లాభాలను చెప్పడంతో పాటు డబ్బులు తిరిగి ఇస్తామని అధికారులు నిర్మాణాలు చేసుకుంటున్న వారికి వివరించడం లేదు. మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా భూపాలపల్లిలో భూతద్దంతో వెతికినా ఇంకుడు గుంత కనిపించటం లేదంటే అతిశయోక్తి కాదు. వీటి నిర్మాణంపై ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలి. తప్పనిసరిగా నిర్మించుకునేలా పర్యవేక్షణ జరగాలి. పురపాలక సంచాలకులు ఎప్పుడో ఉత్తర్వులు జారీ చేసినా స్థానిక అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. ఇంకుడు గుంత ఉంటేనే ఆ ఇంటికి ఆస్తి పన్ను విధిస్తామనే మెలిక విధించినా తప్పనిసరిగా ప్రతి ఇంట్లో నిర్మాణం వెలిసే అవకాశం ఉంది. ఈ దిశగా సిబ్బంది ప్రయత్నాలు కనిపించటం లేదు.

రూ.10.65 లక్షల వసూలు..

ఏప్రిల్ 2021 నుంచి ఇప్పటి వరకు సుమారు 426 భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. ఇంటి యజమానుల నుంచి ఇంకుడు గుంతల నిర్మాణ ధరావత్తు రూ.10.65 లక్షలు వసూలు చేసి మున్సిపాలిటీ అధికారులు సాదారణ ఖాతాలో జమచేశారు. డబ్బులు జమ అయ్యాయి కదా ఇక చాలు అనుకుంటున్న అధికారులు ఆయా ఇళ్ల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణాలపై దృష్టి సారించడం లేదు. పర్యవేక్షించాల్సిన పట్టణ ప్రణాళిక విభాగంలో సిబ్బంది కొరత ఓ సమస్యగా మారింది. ఆరుగురు ఉండాల్సిన చోట ఇద్దరే పనిచేస్తున్నారు. టీపీఎస్‌గా పనిచేస్తున్న అధికారే ఇన్‌ఛార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయా ప్రాంతాల బిల్ కలెక్టర్లు దృష్టి సారించినా పురోగతి సాధించే అవకాశం ఉంది. కాలనీల్లో కమిటీలు ఏర్పాటు చేసి, వారి ద్వారానే నిర్మాణ పనులు పర్యవేక్షించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాల్లోనూ ఇంకుడు గుంతల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది.

ప్రజలకు అవగాహన కల్పిస్తాం- అవినాష్, కమిషనర్

పట్టణంలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాల్సిందే. ఈ విషయంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తాం. పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బందికి పర్యవేక్షణ బాధ్యత అప్పగించాం. పారిశ్రామిక ప్రాంతమైన భూపాలపల్లిలో రాబోయే రోజుల్లో భూగర్భ జలమట్టం పెంచుకోవాల్సిన అవసరముంది.




# సీబీఐ కోర్టుకు హాజరైన అవినాష్ రెడ్డి

హైదరాబాద్ : వివేకా హత్య కేసులో నేడు సీబీఐ కోర్టుకు ఎంపీ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కేసులో అవినాష్ రెడ్డి సీబీఐ కోర్టుకి హాజరు కావడం ఇది రెండో సారి. ఇప్పటికే వివేకా హత్య కేసులో అనుబంధ ఛార్జిషీట్‌ను సీబీఐ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిపై సీబీఐ చార్జిషీట్ వేసింది. వివేకా హత్య కేసులో ఎనిమిదో నిందితుడిగా సీబీఐ అవినాష్ రెడ్డిని చేర్చింది. వివేకా హత్య కేసులో 145 పేజీలతో మూడో ఛార్జ్ షీట్ సీబీఐ దాఖలు చేసింది. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉ న్న ఏడుగురు నిందితులను కోర్టు ముందు పోలీసులు హాజరు పరిచారు. గంగి రెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ శంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డిలను హాజరు పరచడం జరిగింది. తదుపరి విచారణ 22 కి వాయిదా పడింది.

# నేడే ఆదిత్య-ఎల్ 1 ప్రయోగం.. ఇస్రో చైర్మన్ ప్రత్యేక పూజలు





తిరుపతి : ఆపరేషన్ ఆదిత్య-ఎల్ 1 ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో పీఎస్ఎల్వీ- సి57 రాకెట్ నమూనాతో ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాకెట్ ప్రయోగానికి ముందు అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం సాంప్రదాయమన్నారు. భూమి నుంచి సూర్యుడి దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజియన్ బిందువు-1(ఎల్-1) చుట్టూ ఉన్న కక్ష్యలోకి దాదాపు 1,470 కిలోల బరువున్న ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనున్నామన్నారు. చంద్రయాన్-3కీ సంబంధించిన లాండర్ రోవర్‌లు చంద్రునిపై విజయవంతంగా పని చేస్తున్నాయని పేర్కొన్నారు. అక్టోబర్ మొదటి, రెండో వారంలో గగన్‌యాన్ రాకెట్ ప్రయోగం ఉంటుందని, జీఎస్ఎల్వీ- మార్క్-2 ద్వారా INSAT-3DS రాకెట్ ప్రయోగం చేస్తామన్నారు. తదుపరి మాసంలో ఎస్ఎస్ఎల్-వి రాకెట్ ప్రయోగం చేపడతామని ఇస్రో ఛైర్మన్ చెప్పారు.

# అరెస్టులతో మా గొంతు నొక్కలేవు జగన్...



అమరావతి: టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు అరెస్ట్‌పై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అరెస్టులతో మా గొంతు నొక్కలేవు జగన్. నీ అణిచివేతే మా తిరుగుబాటు" అంటూ వ్యాఖ్యలు చేశారు. అయ్యన్నపాత్రుడు అరెస్ట్ సైకో పాలనకి పరాకాష్ట అంటూ విరుచుకుపడ్డారు. అయ్యన్న వ్యాఖ్యలే రెచ్చగొట్టే వ్యాఖ్యలు అయితే సీఎంగా ఉండి జగన్, వైసీపీ నేతల వ్యాఖ్యలను ఏమి అనాలని ప్రశ్నించారు.

వైసీపీ నాయకులు, మంత్రుల బూతులు పోలీసులకు ప్రవచనాల్లా వినిపిస్తున్నాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజారెడ్డి రాజ్యాంగంలో అధికార పార్టీ నాయకులకు ప్రత్యేక హక్కులు కల్పించారా అని నిలదీశారు. ప్రజల గళాన్ని వినిపిస్తున్న అయ్యన్న అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాని లోకేశ్ పేర్కొన్నారు.

# మొద్దు శ్రీను పరిస్థితే కోడికత్తి శ్రీనుకి కూడా వస్తే..?



విజయనగరం : కోడి కత్తి కేసుపై వైసీపీ నేతలు మాటలపై టీడీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిమిడి నాగార్జున మాట్లాడుతూ.. టీడీపీ తనపై కుట్ర చేస్తోందని చిన్న శ్రీను మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాట్లాడిన లాయర్ గురించి మాట్లాడడం మానేసి టీడీపీని ఇందులోకి లాగడం ఏంటని ప్రశ్నించారు. నాలుగు ఏళ్ళుగా నిందితుడు శ్రీనుకి ఎన్ఓసీ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారన్నారు. దళిత యువకుడు నాలుగు ఏళ్ళుగా జైల్లో మగ్గిపోతున్నాడని కిమిడి నాగార్జు అన్నారు. "జగన్, అవినాష్ మాత్రం బెయిల్ మీద తిరుగుతున్నారు. బాబాయి ని ఎవరు హత్య చేశారో కూడా ప్రజలు అందరికి తెలుసు. కోడి కత్తి కేసులో జగన్మోహన్ రెడ్డి ఎందుకు కోర్టుకి రావడం లేదు? కోడి కత్తి డ్రామా ఆడింది వైసీపీ. ఈ డ్రామా అంతా టీడీపీ మీద నెట్టి మీరు అధికారం లోకి వచ్చారు అనే సంగతి అందరికీ తెలుసు. నిందుతుడు శ్రీను కి జైల్లో ప్రాణ హాని ఉంది అని మాకు అనుమానంగా ఉంది. గతంలో మొద్దు శ్రీను కూడా జైల్లో హత్యకు గురయ్యాడు. అదే విదంగా శ్రీనుకి అలా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి జైల్లోకి వెళ్లి బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. దళితుడు కాబట్టే శ్రీను కి బెయిల్ ఇవ్వకుండా అడ్డుకుంటున్నారు. దళితులు అంటే వైసీపీకి చిన్న చూపు. మీరు కుట్రలు చేసి ప్రతి విషయాన్ని టీడీపీ మీదకి నెట్టి లబ్ది పొందాలని చూస్తున్నారు. మీ పాలన మీద ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారు. చిన్న శ్రీను ఇలాంటి మాటలు మాట్లాడడం మానుకోవాలి. మీ ప్రతిష్ట కి భంగం కల్గించాల్సిన అవసరం మాకు లేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం. ఉమ్మడి విజయనగరం జిల్లాలో అన్ని సీట్లు మేమే గెలుస్తాం" అని కిమిడి నాగార్జు అన్నారు.

# అలిపిరి కాలినడక మార్గంలో మరో చిరుత సంచారం

తిరుమల: అలిపిరి కాలినడక మార్గంలో మరో చిరుత సంచారం శ్రీవారి భక్తులను కలవరానికి గురిచేస్తోంది. కాలిబాటలో లక్ష్మీనరసింహ ఆలయం వద్ద చిరుత తిరుగుతున్న దృశ్యాలు ట్రాప్ కెమెరాల్లో నమోదయ్యాయి. ఇటీవల చిరుత దాడికి గురై మరణించిన చిన్నారి లక్షిత(6) మృతదేహం లభ్యమైన ప్రాంతంలోనే చిరుత సంచరించినట్లు అధికారులు తెలిపారు.



# పాకిస్థానీయుల తిప్పలు.. రూ.300 మార్క్ దాటిన పెట్రోల్, డీజిల్



ఇస్లామాబాద్: పొరుగు దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దాంతో ధరల భారం మోయలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. తాజాగా వారిపై మరో పిడుగు పడింది. పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్క్ దాటేశాయి. పాక్ చరిత్రలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి.

పాకిస్థాన్ ఆర్థికమంత్రిత్వ శాఖ గురువారం సాయంత్రం చమురు ధరల పెంపుపై ప్రకటన చేసింది. రూ.14.91 పెరగడంతో లీటర్ పెట్రోల్ ధర రూ.305.36కు చేరింది. హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కి ఎగబాకింది. హెఎస్‌డీ ధరను రూ.18.44 మేర పెంచడంతో ఈ మార్పు చోటుచేసుకుంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే పాకిస్థాన్ రూపాయి మారకం విలువ రూ.305.6గా ఉంది. కరెన్సీ విలువ భారీగా పతనమవుతుండటంతో సెంట్రల్ బ్యాంకు వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం మోయలేక ప్రజలు ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనకు దిగారు. తమ బిల్లుల్ని కాల్చివేశారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే రుణాలపైనే ఆధారపడుతోంది.




దిల్లీ: జమిలి ఎన్నికల కోసం గత కొంతకాలంగా కసరత్తులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. 'ఒకే దేశం-ఒకే ఎన్నికల'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. సెప్టెంబరులో ఐదు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రకటన వెలువడిన మరుసటి రోజే జమిలి ఎన్నికల కోసం కమిటీ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో దేశ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలన్న ఆలోచనను మోదీ సర్కారు గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తోంది. ఇప్పుడు దీన్ని అమల్లోకి తెచ్చేలా కార్యాచరణ చేపట్టింది. ఈ బాధ్యతను మాజీ రాష్ట్రపతి కోవింద్‌కు అప్పగించింది. ఈ కమిటీకి కోవింద్ నేతృత్వం వహించనున్నారు. ప్యానెల్ సభ్యులపై త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించనుంది. నిపుణులు, పలు రాజకీయ పార్టీల నేతలతో సమావేశాలు జరపనుంది. ఇదిలా ఉండగా.. సెప్టెంబరు 18 నుంచి 22 వరకు అయిదు రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం అనూహ్య ప్రకటన చేసింది. అయితే ఈ సమావేశాలకు ఎజెండా ఏంటనేది మాత్రం వెల్లడించలేదు. దీంతో అనేక ఊహాగానాలు వెల్లువెత్తాయి. ప్రధానంగా ఈ ప్రత్యేక సమావేశాల్లో 'ఒకే దేశం.. ఒకే ఎన్నికలు' పేరుతో జమిలి ఎన్నికల బిల్లు తీసుకురాబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఒకే దేశం.. ఒకే ఎన్నికల'పై కమిటీని ఏర్పాటు చేయడం.. ఆ ప్రచారానికి మరింత బలం చేకూర్చినట్లయింది. జమిలి దిశగా వెళ్లాలంటే పార్లమెంటు, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలను కలిపి నిర్వహించడానికి రాజ్యాంగంలో కనీసం అయిదు అధికరణలను సవరించాలని ఇటీవల కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ రాజ్యసభలో వెల్లడించారు. ఆ సవరణల కోసమే ప్రత్యేక సమావేశాల్లో బిల్లు తీసుకొచ్చే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో నవంబరు-డిసెంబరు మధ్య ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక, ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం.. వచ్చే ఏడాది మే-జూన్ నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, తాజా పరిణామాలతో కేంద్రం లోక్‌సభను రద్దు చేసి ముందస్తుగానే జమిలి ఎన్నికలకు వెళ్లొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.




విశాఖపట్నం: తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును పోలీసులు విశాఖపట్నంలో అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి ఎయిరిండియా విమానంలో విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన్ను కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు మఫ్టీలో వచ్చి తీసుకెళ్లినట్లు సమాచారం. అనంతరం ఎలమంచిలి వద్ద 41ఏ నోటీసులు ఇచ్చి అయ్యన్నను విడిచిపెట్టారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో భాగంగా ఇటీవల ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలో నిర్వహించిన సభలో చేసిన వ్యాఖ్యలపై పలువురు తెదేపా నేతలపై కేసు నమోదైంది. వైకాపాకు చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఫిర్యాదుతో అయ్యన్నపాత్రుడుపై 153%బీ, 354ఏ%1(4), 504, 505(2), 509 ఐపీసీ సెక్షన్ల కింద పోలీసుల కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖలోని స్థానిక పోలీసులకు సమాచారం లేకుండానే ఎయిర్ పోర్టు నుంచి అయ్యన్నను తీసుకెళ్లి ఆ తర్వాత విడుదల చేశారు.

# లోకేశ్‌ను కలిసిన పోతవరం రైతులు, గ్రామస్తులు



తూర్పుగోదావరి: టీడీపీ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నల్లజర్ల మండలం పోతవరం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్తులు, రైతులు లోకేశ్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తాడిపూడి కాలువ నుంచి తమ వ్యవసాయ భూములకు నీరు రావడం ఇవ్వడం లేదన్నారు. ఫలితంగా వరి నారు ఎండిపోయిందని.. కొన్ని భూముల్లో నీరు లేక వరినాట్లు వేయలేదని తెలిపారు. తాడిపూడి కాల్వ నుంచి నీరు ఇవ్వాలని ఎన్నిసార్లు అధికారులను అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. సీతామావు డ్యామ్ ఆరు సంవత్సరాల క్రితం వరదల్లో కొట్టుకుపోయిందని ఇప్పటికీ మరమ్మతులు లేవని తెలియజేశారు. పోతవరం నుంచి యర్నగూడెం రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. పోతవరం -నల్లజర్ల రహదారి వెళ్లే రహదారి పూర్తిగా పాడైపోయిందని గ్రామస్తులు తెలియజేశారు. నారా లోకేష్ స్పందిస్తూ... జగన్ రెడ్డి అడ్డగోలు దోపిడీ వలన రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. ప్రాజెక్టులకు కనీసం సక్రమంగా నిర్వహించలేని పరిస్థితిలో దివాలాకోరు ప్రభుత్వం ఉందని విమర్శించా రు. అధికారంలోకి వచ్చాక తాడిపూడి కాల్వ నుంచి పోతవరం పొలాలకు నీరందించే అవకాశాన్ని పరిశీలిస్తామని.. సీతామావు డ్యామ్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని లోకేశ్ పేర్కొన్నారు.

# వాణిజ్య సిలిండర్‌పైనా ధర తగ్గింపు

దిల్లీ: వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధరను చమురు విక్రయ సంస్థలు తగ్గించాయి. రూ.19 కిలోల సిలిండర్ ధరపై రూ.158 తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని దిల్లీలో సిలిండర్ ధర రూ.1,522.50కు చేరింది. గృహ వినియోగ సిలిండర్‌పైన రూ.200 తగ్గిస్తూ కేంద్ర కేబినెట్ ఇటీవలే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఆగస్టులోనూ వాణిజ్య సిలిండర్ ధరను ఓఎంసీలు రూ.99.75 తగ్గించాయి. జులైలో రూ.7 పెంచాయి. మే, జూన్ నెలలోనూ ధరల్ని రూ.172, రూ.83 చొప్పున తగ్గించాయి. మరోవైపు కేంద్రం ప్రభుత్వం ఎల్‌పీజీ దిగుమతులపై విధిస్తున్న వ్యవసాయ మౌలికవసతుల అభివృద్ధి సెస్‌ను పూర్తిగా తొలగించింది. సెప్టెంబరు 1 నుంచి 15 శాతం సెస్ ఉండబోదని తెలియజేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.



# హీరోయిన్లు మారాలంటోన్న మరో హీరోయిన్!

బాలీవుడ్ నటి రాణీముఖర్జీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ సీనియర్ నటి దూసుకుపోతుంది. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది. ఎక్కువగా లేడీ ఓరియేంటెడ్ కథల్లోనే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఆమె అనుభవం..తాజా పరిస్థితుల్ని ఉద్దేశించి హీరోయిన్లకు కొన్ని విలువైన సలహాలు ఇస్తోంది. సినిమాలకంటే మహిళా ప్రాధాన్యమున్న కథలతో అలరిస్తోన్న ఓటీటీ గురించి మాట్లాడుతూ.. సినిమాల్లో కథానాయికలు



కీలక పాత్రలు పోషిస్తున్నారని నేను నమ్ముతున్నాను. కానీ కథని ఎంచుకునే విధానం మార్చుకోవాలి. ఇప్పుడు థియేటర్లో విడుదలయ్యే సినిమాలకంటే ఓటీటీలో విడుదలయ్యే కథల్నే ఎక్కువగా ఎంచుకుంటున్నారు. వాటికి మంచి ఆదరణ దక్కుతుంది. ఇదే తరహాలో థియేటర్ లో విడుదలయ్యే కథల విషయంలోనూ హీరోయిన్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అలా తీసుకుంటేనే సక్సెస్ రేట్ బాగుంటుంది. మన పాత్రల్ని నమ్మి నిర్మాతలు కోట్ల రూపాయలు పెడుతున్నారు. వాళ్లతో సహా టికెట్ కొని థియేటర్ కి వస్తోన్న ప్రేక్షకుడికి న్యాయం చేయాలి. అవకాశం వచ్చిందని ఏదో కథలో నటించడం కన్నా! ఆ సినిమా వదులుకుని మంచి కథ కుదిరినప్పుడు చేస్తే మజా వేరుగా ఉంటుంది. నటులంతా ఎంతో కష్టప డుతుంటారు. అభిమానులు గుర్తించే వరకూ మేము ఎంతో కష్టపడతాం అని అంది. ఇక రాణీముఖర్జీ లో కొన్ని ఓ ప్రత్యేకమైన లక్షణంది ఉంది.

సినిమా ని ఆస్వాదిస్తోన్న ప్రేక్షకుల పల్స్ పట్టుకోవడం కోసం రాత్రి పూట అప్పుడప్పుడు తనని ఎవరూ గుర్తు పట్టకుండా మఫ్టీలో సాధారణ ప్రేక్షకుల మధ్యలో కూర్చుని సినిమా చూస్తుంది. ఈ రకమైన అలవాటు ఏకైకై నటి ఆమె. అలాగే మహిళా హక్కులకు మద్దతుగానూ నిలుస్తుంది. సమాజంలో వారు ఎదుర్కుంటోన్న సమస్యల గురించి పోరాటం చేస్తుంటుంది. ఆ రకంగా కెమెరా ముందే కాదు..కెమెరా వెనుక కూడా ఆ మె హీరోయిన్.

## క్లాసీ అందాలతో కవ్విస్తున్న అందాల శ్రీయ

ఆర్.ఆర్.ఆర్ లాంటి పాన్ ఇండియా సినిమాతో ఘనమైన రీఎంట్రీని కోరుకుంది శ్రీయ శరణ్. కానీ ఆ సినిమాలో తన పాత్ర చాలా పరిమితమైనది. ఆ తర్వాత వరసగా మూడు నాలుగు సినిమాలు చేసినా ఇవేవీ విడుదలకు రాకపోవడం నిరాశపరుస్తోంది. ఇంతలోనే ఈ మ్యారీడ్ బ్యూటీ తన హబ్బీతో నిరంతర వెకేషన్లను ఆస్వాధిస్తూ..వరుస ఫోటోషూట్లతో అంతర్జాలంలో సంచలనంగా మారుతోంది. ఇన్ స్టా మాధ్యమంలో శ్రీయ నిరంతర ఫోటోషూట్లు ఇటీవల హాట్ టాపిక్. తాజాగా శ్రీయ చిట్టి పొట్టి పరికిణీలో అందాలు ఆరబోసిన ఫోటోలు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. శ్రీయ బిగి సడలని అందాలు యువతరానికి స్పెషల్ ట్రీట్ గా మారాయి. సింపుల్ గా థై అందాలను ఎలివేట్ చేసే ఫ్రాక్ లో శ్రీయ టూ హాట్ గా కనిపిస్తోందంటూ యువతరం కామెంట్లు చేస్తోంది. శ్రీయ వేడి పెంచే



మానసిక స్థితి లో ఉందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

**భారీ పాన్ ఇండియా చిత్రంతో..! :** ప్రస్తుతం ఈ భామ ఉపేంద్ర- కిచ్చా సుదీప్ లతో కలిసి ఆనంద్ పండిట్ అండర్ వరల్డ్ డ్రామా కబ్జాలో నటిస్తోంది. ఇది భారీ యాక్షన్ ఎంటర్ టైనర్. గ్రేట్ అర్కేశ్వర స్టోరీని తెరపై వీక్షించేందుకు ప్రేక్షకులు ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఇటీవల మేకర్స్ శ్రీయతో డ్యాన్స్ నంబర్.. మెయిన్ తో చలీ చలి ఆవిష్కరణ కోసం గ్రాండ్ ఈవెంట్ ని నిర్వహించారు. గురు కిరణ్ మ్యూజికల్ నైట్ ఆహ్లాదాన్ని పంచింది. ఆదివారం సాయంత్రం బెంగుళూరులోని శిడ్లగట్ట జూనియర్ కళాశాలలో నిర్మాత ఆనంద్ పండిట్ ఇతర చిత్రబృందం శివన్న అలియాస్ శివరాజ్ కుమార్ సమక్షంలో లిరికల్ పాటను ఆవిష్కరించారు. 1.5 లక్షల మందికి పైగా ప్రజలు మేన్ తో చలీ చలి పాటలకు డ్యాన్స్ చేస్తూ హోరెత్తించారు. అండర్ వరల్డ్ కా కబ్జా మార్చి 17న పాన్-ఇండియా కేటగిరీలో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ స్పెషల్ పాటలో ఉపేంద్ర సహా తాన్యా హెూప్ నర్తించింది. మెయిన్ తో చలి చలి అనేది డాన్ అర్కేశ్వరుని ఎలివేషన్ కి సంబంధించిన పాట. ఈ పాటను స్నిగ్ధా శర్మ -రితేష్ జి రావు పాడారు. రవి బస్రూర్ సంగీతం అందించగా ఈ పాటకు షబ్బీర్ అహ్మద్ సాహిత్యం అందించారు. అండర్ వరల్డ్ కా కబ్జా నాకు చాలా ప్రత్యేకమైన చిత్రం.. మాతృభూమిలోని విభిన్న సంస్కృతులను ప్రదర్శించే చిత్రమిదని దర్శకుడు చంద్రు తెలిపారు. శ్రీ సిద్దేశ్వర ఎంటర్ ప్రైజ్ - అలంకార్ పాండియన్ లతో కలిసి ఆనంద్ పండిట్ మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈ మాఫియా థ్రిల్లర్ 17న విడుదలకు సిద్ధమవుతోంది.




# తెలుగులో నెంబర్ వన్ హీరో ఎవరు? మీ కామెంట్ చెప్పండి!



టాలీవుడ్‌లో నెంబర్ వన్ ఎవరు ? అనే ఆసక్తికరమైన చర్చ ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీతో పాటు అభిమానుల్లోనూ మొదలైంది. ఇంతకీ టాలీవుడ్‌లో నెంబర్ వన్ హీరో ఎవరు? ఎలా నిర్ణయించాలి?.. ఏ ప్రతిపదికన నెంబర్ వన్ హీరోని ఫైనల్ చేయాలనుకుంటున్నారు? ..దీనిపై అభిమానుల్లో జరుగుతున్న చర్చ ఏంటీ?..ఇప్పటి వరకు ఉన్న లెక్కలు ఇటీవలే ఎందుకు మారిపోయాయి?.. ఎవరిని ముందు వరుసలోకి తీసుకొచ్చాయి? అన్నది ఇప్పుడు చూద్దాం.

**1. అల్లు అర్జున్ :** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప'తో అనుకోకుండా పాన్ ఇండియా స్టార్‌ల జాబితాలో చేరిపోయాడు. ముందు ఈ ఇమేజ్‌ని ప్లాన్ చేసుకోకపోయినా 'పుష్ప' హ్యాజ్ హిట్‌తో క్రేజీ స్టార్‌గా మారాడు. పాన్ ఇండియా లెవెల్లో బన్నీ ఇంతకు ముందు సినిమాలు చేయకపోయినా డబ్బింగ్ సినిమాలతో దేశ వ్యాప్తంగా ప్రేక్షకులకు చేరువయ్యాడు. డాన్స్ పరంగానూ బన్నీ అంటే ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఇక మలయాళంలోనూ తన సినిమాలతో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ని సొంతం చేసుకున్నాడు కూడా. తమిళనాడుతో పాటు నార్త్‌లోనూ బన్నీ డాన్స్‌కు భారీ సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నారు. సెలబ్రిటీల్లోనూ బన్నీ అంటే అభిమానించే వాళ్లున్నారు. తాజాగా జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డుని దక్కించుకుని తొలి తెలుగు నటుడిగా అరుదైన రికార్డుని దక్కించుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యాడు. ఈ నేపథ్యంలోనే టాలీవుడ్ నెంబర్ వన్ హీరో అల్లు అర్జున్ అనడానికి ఇది సరిపోతుందేమో అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.

**2. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ :** 'బాహుబలి' సిరీస్ సినిమాలతో ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అనిపించుకున్నారు. తను క్రియేట్ చేసిన రికార్డ్స్ ఇప్పటికీ చెక్కు చెదరకుండా అలాగే ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఏ హీరో కూడా బ్రేక్ చేయలేకపోయాడు. 'బాహుబలి' క్రేజ్‌తో చేసిన 'సాహెూ' కూడా భారీ స్థాయిలో బ్లాక్ బస్టర్ అనిపించుకోకున్నా కానీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబట్టింది. విచిత్రం ఏంటంటే తెలుగు మార్కెట్‌ని మించి ఈ సినిమా హిందీలో భారీ స్థాయిలో వసూళ్లని రాబట్టింది. రీసెంట్‌గా చేసిన 'ఆదిపురుష్' డిజాస్టర్ అయినా సరే కోట్లల్లో వసూళ్లు వచ్చాయి. ఈ క్రేజ్‌తో త్వరలో 'సలార్'తో రాబోతున్నాడు. దీని తరువాత కల్కి, మారుతి సినిమా, సందీప్ వంగ 'స్పిరిట్' సినిమాలున్నాయి. హీరోగా ఇప్పటికే ఓ రేంజ్‌ని సెట్ చేసుకున్నాడు. ఇండియన్ సినిమా స్థాయిని, టాలీవుడ్ క్రేజ్‌ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాడు. ముందు పాన్ ఇండియా స్టార్ అనిపించుకున్నాడు. దేశ వ్యాప్తంగా క్రేజ్‌ని దక్కించుకున్నాడు. కాబట్టి ఈ రకంగా చూసుకుంటే ప్రభాస్‌నే ఇండియన్ నెంబర్ వన్ హీరోనా?..

**3. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్..** జక్కన్న తెరకెక్కించిన 'ఆర్ ఆర్ ఆర్'తో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఇంటర్నేషనల్ స్టార్ అనిపించుకున్నాడు. ఈ సినిమాతో ఏకంగా గ్లోబల్ స్టార్‌ల జాబితాలో చేరిపోయాడు. బాలీవుడ్‌లోనూ భారీ క్రేజ్‌ని దక్కించుకున్నాడు. 'ఆర్ ఆర్ ఆర్'తో చరణ్‌కు జపాన్‌లోనూ భారీ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. వరల్డ్ వైడ్‌గా స్టార్ హీరోగా క్రేజ్‌ని సెట్ చేసుకున్నాడు. అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా చరణ్ సినిమాలకు మంచి మార్కెట్ ఏర్పడింది. హాలీవుడ్ డైరెక్టర్స్, యాక్టర్స్ కూడా చరణ్‌తో కలిసి సినిమాలు చేయాలనుకుంటున్నారు. జేమ్స్ కెమెరూన్ కూడా చరణ్ నటనని అభినందించడంతో ఆయన రేంజ్ ఏంటో తేలిపోయింది. ప్రస్తుతం శంకర్‌తో 'గేమ్ ఛేంజర్' చేస్తున్న చరణ్ తరువాత బుచ్చిబాబుతో మరో పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడు. దీని తరువాత వరుసగా పాన్ ఇండియా సినిమాలని లైన్‌లో పెడుతున్నాడు. ఇలా చూస్తే చరణ్ నెంబర్ వన్ హీరో అనుకోవాలా?..

**4. జక్కన్న మెచ్చిన యంగ్ టైగర్...** నెంబర్ వన్ హీరోల రేసులో నిలిచిన మరో క్రేజీ స్టార్ జూనియర్ ఎన్టీఆర్. 'ఆర్ ఆర్ ఆర్' సినిమాతో ఎన్టీఆర్ స్థాయి, మార్కెట్ కూడా రికార్డు స్థాయికి చేరింది. ఇంటర్నేషనల్ వైడ్‌గా ఎన్టీఆర్ కు భారీ క్రేజ్ పెరిగింది. 'కొమురం భీముడో'.. సాంగ్‌లో ఎన్టీఆర్ కళ్లతో పలికించిన హావభావాలకు పలువురు హాలీవుడ్ యాక్టర్లు, డైరెక్టర్లు ఫిదా అయ్యారు. కొంత మంది దర్శకులు ఎన్టీఆర్ సై అంటూ అతనితో సినిమా చేయడానికి రెడీ అంటూ ఓపెన్ ఆఫర్లు కూడా ఇవ్వడం తెలిసిందే. జపాన్‌తో పాటు ఇతర దేశాల్లోనూ భారీ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్త్ లోనూ ఎన్టీఆర్ అంటే పడి చస్తున్నారు. ఆ కారణంగానే ఎన్టీఆర్ ఇప్పుడు 'వార్ 2'లోనూ నటిస్తున్న విషయం తెలిసిందే. కొరటాలతో దేవర చేస్తున్న ఎన్టీఆర్ 'ఆర్ ఆర్ ఆర్'తో గ్లోబల్ స్టార్ అనిపించుకున్నారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ కూడా నెంబర్ వన్ స్టార్ అనుకోవాలా?..

**5. సూపర్ స్టార్ మహేష్ బాబు :** టాలీవుడ్ ఇండస్ట్రీలో రికార్డ్‌ల్ని తిరగరాసిన సినిమాలు చేసిన మహేష్ బాబు ఇంత వరకు ఒక్కటంటే ఒక్క పాన్ ఇండియా సినిమా కూడా చేయలేదు. కానీ పాన్ ఇండియా వైడ్‌గా క్రేజ్‌ని సొంతం చేసుకోవడం లోనూ టాలీవుడ్ స్టార్ హీరోలకు మించి కమర్షియల్ యాడ్‌లలో నటించడంలోనూ మహేష్ ముందు వరుసలో ఉన్నాడు. త్రివిక్రమ్‌తో 'గుంటూరు కారం' చేస్తున్న మహేష్ దీని తరువాత రాజమౌళితో పాన్ ఇండియా మూవీ చేయబోతున్నాడు. దీని తరువాత ఆయన స్థాయి ఎలా మారనుందన్నది వేచి చూడాల్సిందే. మహేష్‌కు ఇప్పటికే ఇండియా వైడ్ భారీ క్రేజ్ ఉంది. హాలీవుడ్ హీరో అంటూ ఇప్పటికే నెట్టింట కామెంట్ లు కూడా వినిపిస్తుంటాయి. ఈ రకంగా చూసుకుంటే మహేష్ బాబు నెంబర్ వన్ హీరోనా?..

**6. పవర్ స్టార్ పవన్ కల్యాణ్..** పాలిటిక్స్‌లోకి వెళ్లిపోయాడు కాబట్టి రేసులో వెనకబడ్డాడు కానీ పవన్ కున్న క్రేజే వేరు. ఆయనకంటూ ప్రత్యేమైన ఫ్యాన్ బేస్ ఉంది. మళ్లీ పవన్ క్రేజ్‌కు తగ్గ సినిమాలు పడితే ఆయన రేంజ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. సగం సినిమాలు, సగం పాలిటిక్స్‌తో బిజీగా ఉన్నా ఆయన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. అయితే పూర్తి స్థాయిలో ఆయన ఇమేజ్‌కి తగ్గ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. దీన్ని బట్టి పవనే నెంబర్ వన్ హీరో అనుకోవచ్చేమో?..

# జాన్వీ కపూర్.. స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్





బాలీవుడ్ లో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న అందాల భామ జాన్వీ కపూర్. ఒకప్పటి స్టార్ హీరోయిన్ శ్రీదేవి కూతురుగా ఆమె బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. అయితే ఇప్పటి వరకు ఆమె కెరియర్ లో అరడజను సినిమాల వరకు హిందీలో చేసింది. అయితే అందులో మొదటి చిత్రం ధడక్ తప్ప ఏ ఒక్కటి కమర్షియల్ సక్సెస్ కాలేదు. నటిగా మంచి మార్కులు వేసుకున్న స్టార్ హీరోలతో జతకట్టే ఛాన్స్ లు మాత్రం హిందీ చిత్రపరిశ్రమలో రాలేదు. అయితే శ్రీదేవికి ఎలా అయితే తెలుగు చిత్రపరిశ్రమ స్టార్ ఇమేజ్ అందించిందో అలాగే జాన్వీకి కూడా ఊహించని స్థాయిలో పాన్ ఇండియా మూవీతో తెరంగేట్రం చేసే ఛాన్స్ వచ్చింది. అది కూడా గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ కి జోడీగా దేవర చిత్రంలో ఆమె మొదటి తెలుగు అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు అక్కినేని యువ హీరో అఖిల్ కి జోడీగా ధీర అనే మూవీ కోసం జాన్వీ కపూర్ ని ఎంపిక చేయాలని అనుకుంటున్నారంట. అయితే ఇంకా అఫీషియల్ గా కన్ఫర్మ్ కాలేదు. జాన్వీ కపూర్ కి సినిమాల ద్వారా వచ్చే ఫేమ్ కంటే ఇన్ స్టాగ్రామ్ లో గ్లామర్ షోతో లభించిన పాపులారిటీ ఎక్కువ అని చెప్పాలి. ఇన్ స్టాగ్రామ్ లో జాన్వీ కపూర్ చేసే అందాల ప్రదర్శనని మిలియన్స్ లో ఫాలోవర్స్ ఉన్నారు. ఇక సోషల్ మీడియా ద్వారా కాస్ట్యూమ్స్ ని ప్రమోట్ చేస్తూ జాన్వీ కపూర్ ఆదాయం కూడా భాగానే ఆర్జిస్తోంది. అందుకే రెగ్యులర్ గా హాట్ హాట్ కాస్ట్యూమ్స్ తో గ్లామర్ షో చేస్తూ ఫ్యాన్స్ కి అందాల విందు అందిస్తూ ఉంటుంది.

ఈ ఫోటోలకి కూడా లక్షల్లో లైక్స్ వస్తాయి. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ కి మించిపోయే విధంగా జాన్వీ కపూర్ హాట్ షో ఉంటుందని చెప్పొచ్చు. తాజాగా మరోసారి గోల్డ్ కలర్ ట్రెడిషనల్ డ్రెస్ తో అదిరిపోయే రేంజ్ లో అందాల ప్రదర్శన చేస్తూ జాన్వీ కపూర్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది.. మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ఈ డ్రెస్సింగ్ లో జాన్వీ కపూర్ దివి నుంచి దిగి వచ్చిన అప్సరసలా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏకంగా 11 లక్షల మందికి పైగా జాన్వీ కపూర్ హాట్ ఫోటోలని లైక్ చేయడం విశేషం.

# మిస్ ఇండియాతో మహేష్ మేనల్లుడు..!

సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా అందరికీ సుపరిచితమే. ఓ వైపు మహేష్ మేనల్లుడు అనే క్రెడిట్, మరోవైపు పొలిటికల్ బ్యాగ్రౌండ్ తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు. మొదటి సినిమా 'హీరో' తో ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన నిధి అగర్వాల్ నటించింది. ఈ మూవీలో అశోక్ నటన పర్వాలేదనిపించింది. తొలి సినిమా అయినా చాలా ఈజ్ తో చేశాడు. అయితే, కథ రోటీన్ గా ఉండటంతో ఆకట్టుకోలేకపోయింది. దీంతో, చాలా కాలం తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి రెండో సినిమాతో రెడీ అయ్యాడు. ఈ సినిమాకు సత్యభామ అనే టైటిల్ ని ఖరారు చేశారు. జాంబిరెడ్డి ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ సినిమాకు కథను అందిస్తున్నారు. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల ఈ మూవీకి సంబంధించిన మోషన్ పోస్టర్ ని విడుదల చేయగా, ఆకట్టుకుంటోంది. ఓ యాక్షన్ కూడా




విడుదల చేశారు. తాజాగా, ఈ మూవీ లో హీరోయిన్ ని పరిచయం చేశారు. మాజీ మిస్ ఇండియా(2020) మానస వారణాసిని హీరోయిన్ గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అఫీషియల్ గా ప్రకటించారు. హీరోయిన్ మానసి సత్యభామ టైటిల్ రోల్ ప్లే చేస్తుంది. ఆమెకు సినిమాల్లో స్వాగతం పలుకుతూ మూవీ టీమ్ ఓ పోస్టర్ విడుదల చేసింది. ఇక, పోస్టర్ లో మానసి లంగా ఓణీలో చాలా అందంగా కనపడుతోంది. వెనకంతా మంచిగా పూలతో డెకరేట్ చేసి ఉంది. ఇక, అచ్చు తెలుగు ఆడ పిల్లలా పరికిణిలో నవ్వుతూ కనిపిస్తోంది. హైదరాబాద్ కి చెందిన మానస వారణాసి 2020 మిస్ ఇండియా విజేత గా నిలిచింది. 2021 మిస్ వరల్డ్ పోటీల్లోనూ భారత్ కి ప్రాతినిధ్యం వహించింది. ఇదిలా ఉండగా, ఓ వైపు అశోక్ గల్లా రెండో సినిమాకు ప్రిపరేషన్లు చేసుకుంటుంటే, మరోవైపు అశోక్ గల్లా తమ్ముడు, జయదేవ్ గల్లా తన చిన్న కొడుకు సిద్ధార్థ్ గల్లా కూడా సినిమాల్లోకి అడుగుపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. సిద్ధార్థ్ గల్లా కోసం రాఘవేంద్రరావు ఓ లవ్ స్టోరీని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ సినిమాలోనూ శ్రీలీలను హీరోయిన్ గా తీసుకోవాలని అనుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది.

## పసుపు వర్ణంలో శివానీ సూపర్ హాట్!

జీవితారాజశేఖర్ కుమార్తెగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన శివానీ సుపరిచియతమే. అద్భుతం సినిమాతో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటుపై డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ శేఖర్ లాంటి చిత్రాల్లో నటించింది. అలాగే కోలీవుడ్ లోనూ అన్ బరైవూ అనే సినిమాతో లాంచ్ అయింది. ఇలా ఒకేసారి తెలుగు..తమిళ సినిమాల్లో నటించింది. అయితే ఆవేవి శివానీకి పెద్ద సక్సెస్ ని అందించలేదు. దీంతో వెబ్ సిరీస్ ల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆహా నా పెళ్లంట అనే సిరీస్ లో నటించింది. అది గతేడాదే రిలీజ్ అయింది. మరి శివానీ తాజా అప్ డేట్ ఏంటి? అంటే విద్య వసూల అహం అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మినహా అమ్మడి చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేవి లేవు. అయితే బ్యూటీ కెరీర్ ప్రారంభమైన రెండున్నరేళ్లే అవుతుంది. మరి ఈ సమయంలో



ప్రయత్నాలు ఎలా చేసింది? అన్నది తెలియదుగానీ పరిశ్రమలో ఈ వేగం సరిపోదు. పోటీ వాతావరణంలో దూసుకుపోవాలంటే? మరింత శ్రమించక తప్పదు. ఇక సోషల్ మీడియాలో శివానీ యాక్టివ్ గానే ఉంటుంది. మరీ రెగ్యులర్ గా కకపోయినా అప్పుడప్పుడు కొత్త ఫోటోలతో దర్శనమిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో మెప్పిస్తుంది. తాజాగా శివానీ కొత్త ఫోటో ఒకటి ఇన్ స్టాలో వైరల్ గా మారింది. ఇటీవలే ఆమె పుట్టిన రోజు సందర్భంగా అభిమానుల్ని ఇలా కొత్త దుస్తుల్లో పలకరించింది. ఇందులో బ్యూటీ కాస్త స్కిన్ షో చేసినట్లు కనిపిస్తోంది. బ్యాక్ లెస్ ఫోజులో దర్శనమించింది. పసుపు రంగు స్లీవ్లెస్ టాప్ మరియు లెహంగా ధరించి కనిపించింది. క్యూట్ లుక్ తో ఆకట్టుకుంది. తనలోని నేచురల్ బ్యూటీని చూపించే ప్రక్రియలో భాగంగా లైట్ మ్యాకప్ లో కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. శివానీ అందానికి యువత ఫిదా అవుతున్నారు. ఆ బ్యూటీని తమదైన శైలిలో పొగిడేస్తున్నారు.

గరుడ వార్త





# మహానగరాన్ని ఆవరించిన అద్దె ఇళ్ల కొరత..

## జీతం కంటే రెంట్ ఎక్కువైపోయింది..!!

హైదరాబాద్ : ఒకప్పుడు అన్ని వర్గాల వారికి దారు బతికేందుకు దారి చూపించి, నీడనిచ్చిన హైదరాబాద్ మహానగరం ప్రస్తుతం మధ్యతరగతికి దూరమైపోతోంది. రోజురోజుకూ పెరిగిపోతున్న అద్దెలు బడుగు జీవులకు శాపంగా మారుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో అద్దె ఇళ్లకు రికార్డు స్థాయిలో కొరత ఏర్పడింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు తరలి రావటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఉన్న ఇళ్లకు అద్దెలు ఆకాశాన్ని తాకుతున్నాయి. జూన్ క్వార్టర్ మ్యాజిక్ బ్రిక్స్ గణాంకాల ప్రకారం అద్దె ఇళ్లకు డిమాండ్ 22 శాతం పెరిగింది. కానీ సరఫరా మాత్రం చాలా తక్కువ స్థాయిలో ఉంది. ఎక్కువ మంది ఐటీ రంగంలో పనిచేసేందుకు నగరానికి తరలివస్తున్న వేళ ప్రధానంగా గచ్చిబౌలి, కొండాపూర్, హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఇళ్ల కోసం అన్వేషిస్తున్నారని వెల్లడైంది. ఆఫీసులకు దగ్గరగా ఉండేందుకు వారు చేస్తున్న ప్రయత్నాల కారణంగా డిమాండ్ పెరిగి రెండు బెడ్ రూమ్‌ల ఇంటి అద్దె రూ.20-32 వేలకు చేరుకోగా.. ఇక 3BHKల అద్దె రూ.30 నుంచి 45 వేల వరకు పెరిగిపోయింది. కొత్త ఇల్లు కొనుక్కున్నా దానికి చెల్లించే బ్యాంక్ ఈఎంఐ కూడా ఇంత ఉండదంటూ ఉద్యోగులు వాపోతున్నారు. ఇంత అద్దెలు చెల్లించలేక సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లకోసం అన్వేషిస్తున్న ప్రజలకు భారీ కొరత నిరాశను మిగులుస్తోంది.

ప్రస్తుతం ఇంత భారీ స్థాయిలో అద్దెలు ఉండటంతో చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం ఉన్న ఉద్యోగాల కోసం వెతుక్కుంటున్నారు. ఇక ఇటీవల కోకాపేట్ భూముల రేట్లు ధనికులకు సైతం అందరి స్థాయికి చేరుకోవటంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ అద్దెలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. 3BHK రూ.33 వేలు, 2BHKల అద్దె రూ.24 వేలుగా ఉన్నాయి. ఇవి రానున్న కాలంలో మరింతగా పెరగొచ్చని రియల్టీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ఖరారు

## 3 నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు



హైదరాబాద్: ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విద్యాశాఖ ఖరారు చేసింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబరు 3 నుంచి 5 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకోనుండగా.. 8, 9 తేదీల్లో సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. గత మార్చిలో దరఖాస్తులు సమర్పించినవారు సైతం వివరాల్లో సవరణలు చేసుకోవచ్చు. గతంలో దరఖాస్తు చేయనివారు బదిలీ కోసం కొత్తగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఫారం సమర్పించవచ్చు.

**ముఖ్య తేదీల వివరాలు ఇలా..** సెప్టెంబరు 12, 13 తేదీల్లో గ్రేడ్-2 హెచ్‌ఎంల బదిలీలకు వెబ్ ఆప్షన్లు., సెప్టెంబరు 15న గ్రేడ్-2 ప్రధాన ఉపాధ్యాయుల బదిలీలు. సెప్టెంబరు 17 నుంచి 19 వరకు స్కూల్ అసిస్టెంట్లకు హెచ్‌ఎంగా పదోన్నతులు. సెప్టెంబరు 20, 21 తేదీల్లో స్కూల్ అసిస్టెంట్ బదిలీలకు వెబ్ ఆప్షన్లు. సెప్టెంబరు 23, 24న స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు. సెప్టెంబరు 26 నుంచి 28న ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి. సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 1 వరకు ఎస్జీటీల బదిలీలకు వెబ్ ఆప్షన్లు. అక్టోబరు 3న ఎస్జీటీల బదిలీ. అక్టోబర్ 5 నుంచి 19 వరకు అప్పీళ్లకు అవకాశం.

# అసెంబ్లీలో డీకే అరుణకు చేదు అనుభవం.. కోర్టు కాపీతో వెళ్తే ఇద్దరూ లేరు!



హైదరాబాద్: గద్వాల నియోజకవర్గంపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేగా కృష్ణమోహన్‌రెడ్డిని అనర్హుడిగా ప్రకటించిన కోర్టు.. డీకే అరుణను గద్వాల ఎమ్మెల్యేగా ప్రకటించింది. ఈ క్రమంలో కోర్టు తీర్పు కాపీ అందించి.. తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని కోరేందుకు శుక్రవారం అసెంబ్లీకి వెళ్లిన ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మరో బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో కలిసి అసెంబ్లీకి వెళ్లారు. గద్వాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీని అసెంబ్లీ కార్యదర్శి కి అందించడానికి వెళ్లారామె. అయితే ఆ సమయంలో కార్యదర్శితో పాటు అసెంబ్లీ స్పీకర్ కూడా అందుబాటులో లేరు. దీంతో ఆమె తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. " 24న ఈ తీర్పు వచ్చింది, ఆర్డర్ కాపీ తో స్పీకర్ ను కలవడానికి వస్తే.. స్పీకర్, కార్యదర్శి ఇద్దరూ లేరు. నిన్న సాయంత్రం ఫోన్ చేశాను. మెసేజ్ కూడా పెట్టాను. రోజూ అసెంబ్లీకి వచ్చే కార్యదర్శి ఇవాళ మాత్రం ఎందుకనో రాలేదు.కార్యదర్శి పై ప్రభుత్వ ఒత్తిడి ఏమైనా ఉండొచ్చు అనే అనుమానం ఉంది స్పీకర్ దగ్గర సమావేశం ఉందని కార్యదర్శి వెళ్లారట. ముందు సమాచారం ఇచ్చిన వీరిద్దరూ లేకపోవడం బాధాకరం. అందుకే కోర్టు ఆర్డర్ కాపీని స్పీకర్ పేషీలో ఇచ్చాం. అసెంబ్లీ స్పీకర్‌కు ఉన్న అధికారాలను ఉపయోగించి తీర్పును అమలు చేయాలి. ఈ తీర్పు నాలుగేళ్ల కింద వస్తె నా గద్వాల ను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉండేది. కానీ చాలా ఆలస్యంగా ఈ తీర్పు వచ్చింది

**ఎన్నికల సంఘాన్ని కలుస్తాం :** "గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే గా డీకే అరుణ తీర్పు వచ్చింది. దీనిపై సోమవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి ని కలుస్తాం. డీ కే అరుణ విషయంలో వచ్చిన తీర్పును కచ్చితంగా అమలు చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉంది"అని ఎమ్మెల్యే రఘునందన్‌రావు వెల్లడించారు.

# రేపు షెడ్యూల్ ఇచ్చి ఎన్నికలు పెట్టినా మేము సిద్ధం



హైదరాబాద్ : జమిలి ఎన్నికల పై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. తాజా సర్వేల్లో దేశంలోని ఏ రాష్ట్రంలోనూ బీజేపీ గెలిచే అవకాశం లేదన్నారు. ఉన్నట్లుండి వేవ్‌ను మార్చితే ఫలితాలు మారుతాయి అని బీజేపీ అనుకుంటోందన్నారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జరపాలని కోరుతున్నామన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో బిల్లు పెడతారు అనే ప్రచారం ఉందని తలసాని అన్నారు. ఏ ఎన్నికలకు అయినా కేసీఆర్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. రేపు షెడ్యూల్ ఇచ్చి ఎన్నికలు పెట్టినా తాము సిద్ధమేనని తలసాని స్పష్టం చేశారు. వన్ ఎలక్షన్ నినాదం మోదీ ఇప్పుడు పెట్టింది కాదన్నారు. మోదీ క్రేజ్ దేశంలో పడిపోయిందన్నారు. బీజేపీ ఓడిపోతుందనే రిపోర్ట్స్ వాళ్లకు ఉందని.. కాబట్టి అసెంబ్లీ- పార్లమెంట్ కలిపి పెడితే వాళ్లకు లాభం జరుగుతుందనే ఆలోచనతో బీజేపీ ఉందన్నారు. జమిలి ఎన్నికలు అని ఉత్తర్ ప్రదేశ్, కర్ణాటక ఎన్నికలు జరిపించారన్నారు. జమిలి ఎన్నికలు అంటే దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని తలసాని పేర్కొన్నారు.

# అత్యవసరంగా పార్లమెంట్ సమావేశాలు ఎందుకు పెడుతున్నారు.. కేంద్రాన్ని ప్రశ్నించిన వినోద్ కుమార్

వరంగల్: ప్రధాని మోదీ ఇంత అత్యవసరంగా పార్లమెంట్ సమావేశాలు ఎందుకు పెడుతున్నారో అర్థం కావడం లేదని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. మోదీ పేరు చెబితేనే ఓట్లు పడతాయని ప్రభుత్వ పెద్దలు, బీజేపీ నాయకులు అనుకుంటున్నారని విమర్శించారు. సమావేశాల పేరుతో ప్రజలను గందరగోలంలో పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉన్నట్టుండి సమావేశాలు ఎందుకుపెడుతున్నారని చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి హనుమకొండలోని భద్రకాళి అమ్మవారిని వినోద్ దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. 2001లో టీఆర్ఎస్ ప్రారంభం రోజున గులాబీ జెండా అమ్మవారి వద్దకు తీసుకువచ్చామని తెలిపారు. అమ్మవారి ఆలయంలో పూజ చేసి ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఒక సెంటిమెంటుగా వస్తుందన్నారు. అభివృద్ధిపరంగా దేశంలో తెలంగాణ మొదటి వరుసలో ఉందని చెప్పారు. సంక్షేమ పథకాల విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. వ్యవసాయంతోపాటు పరిశ్రమల ద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రాంత ప్రజలను ఆర్థికంగా ఎదిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా మంచి విజయం సాధించి కేంద్రంతో కొట్లాడి మనకు రావాల్సినవి సాదించుకుందామని పిలుపునిచ్చారు.




# రాఖీ పౌర్ణమి నాడు గత ఏడాదిని మించి ఆర్జించిన ఆర్టీసీ

హైదరాబాద్ : రాఖీ పౌర్ణమి పర్వదినం నాడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) సరికొత్త రికార్డులను నమోదు చేసింది. నిన్న ఒక్క రోజే రూ.22.65 కోట్ల రాబడి సంస్థకు వచ్చింది. ఆర్టీసీ చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డు. గత ఏడాది రాఖీ పండుగ (12.08.2022) నాడు రూ.21.66 కోట్ల ఆదాయం సమకూరగా.. ఈ సారి దాదాపు రూ.కోటి వరకు అదనంగా ఆర్జించింది. ఈ రాఖీ పౌర్ణమి నాడు రికార్డు స్థాయిలో 40.92 లక్షల మంది టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. గత ఏడాది కన్నా లక్ష మంది అదనంగా రాకపోకలు సాగించారు. ఒక్క రోజులో ఇంత పెద్ద ఎత్తున ప్రయాణించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అలాగే, గత రాఖీ పండుగతో పోల్చితే 1.23 లక్షల కిలోమీటర్లు అదనంగా ఈ సారి ఆర్టీసీ బస్సులు తిరిగాయి. 2022లో రాఖీ పండగ నాడు 35.54 లక్షల కిలోమీటర్లు తిరగగా.. ఈ సారి 36.77 లక్షల కిలో మీటర్లు నడిచాయి.

**20 డిపోల్లో 100 శాతానికి పైగా ఓఆర్ :** ఆక్యూపెన్సీ రేషియా(ఓఆర్) విషయానికి వస్తే.. ఉమ్మడి నల్లగొండ జిల్లా గత ఏడాది రికార్డును పునరావృతం చేసింది. 2022లో రాఖీ పండుగ నాడు 101.01 ఓఆర్ సాధించగా.. ఈ సారి 104.68 శాతం రికార్డు ఓఆర్ నమోదు చేసింది. ఆ జిల్లా పరిధిలోని 7 డిపోల్లో నార్కెట్ పల్లి మినహా మిగతా డిపోలు 100 శాతానికిపైగా ఓఆర్ సాధించాయి. నల్లగొండ తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ రాఖీ పౌర్ణమికి 97.05 శాతం ఓఆర్ నమోదైంది. ఆ జిల్లాలో 9 డిపోలు ఉండగా.. 6 డిపోలు 100కిపైగా ఓఆర్ సాధించడం విశేషం. అలాగే, ఉమ్మడి మెదక్, మహబూబ్ నగర్, కరీంనగర్ జిల్లాల్లో 90 శాతానికి పైగా ఓఆర్ నమోదైంది. రాఖీ పౌర్ణమి నాడు రాష్ట్రంలోని 20 డిపోల్లో ఓఆర్ 100 శాతానికి పైగా దాటింది. ఆయా డిపోల్లో బస్సులన్నీ ప్రయాణికులతో నిండిపోయాయి. హుజురాబాద్, నల్లగొండ, భూపాలపల్లి, హుస్నాబాద్, పరకాల, కల్వకుర్తి, తొర్రూర్, మహబుబాబాద్, మిర్యాలగూడ, దేవరకొండ, యాదగిరిగుట్ట, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, కోదాడ, నర్సంపేట, సూర్యాపేట, దుబ్బాక, జనగామ, సిద్దిపేట, గోదావరిఖని, షాద్ నగర్ డిపోలు 100 శాతానికిపైగా ఓఆర్ సాధించాయి. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధికంగా ఒక కిలోమీటర్‌కు రూ.65.94ను వరంగల్-1 డిపో, రూ.65.64ను భూపాలపల్లి డిపో సాధించింది. ఈ రెండు కూడా సంస్థ చరిత్రలోనూ ఎర్నింగ్స్ పర్ కిలోమీటర్ (ఈపీకే) ఆల్ టైం రికార్డు గమనార్హం. "ప్రజా రవాణా వ్యవస్థ వెంటే తాము ఉన్నామని ప్రజలు మరోసారి నిరూపించారు. గత ఏడాది మాదిరిగానే ఈ సారి రాఖీ పౌర్ణమికి కూడా సంస్థకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఒక్క రోజులో దాదాపు 41 లక్షల మంది ప్రయాణికులు సంస్థ బస్సుల్లో రాకపోకలు సాగించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సంస్థ తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రజల ఆదరణ, పోత్సాహం వల్ల ఈ సారి ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్టీసీల చరిత్రలో ఒక్క రోజులో రూ.22.65 కోట్ల రాబడి రాలేదు. గత ఏడాది రాఖీ నాడు 12 డిపోలు మాత్రమే 100 శాతానికిపైగా ఓఆర్ సాధించగా.. ఈ సారి 20 డిపోలు నమోదు చేశాయి." అని టీఎస్ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

# కాంగ్రెస్‌లో.. 'తుమ్మల' చేరికకు తేదీ ఫిక్స్...?



ఖమ్మం : బీఆర్ఎస్ అభ్యర్థిత్వం దక్కకపోవడంతో అధినాయకత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడుగులు కాంగ్రెస్ వైపు పడుతున్నాయి. ఆయన హస్తం గూటికి చేరడం దాదాపు ఖాయమైందని, ఈనెల 6న ఢిల్లీ వేదికగా ఆయన చేరిక ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. దీనికి గురువారం సాయంత్రం జరిగిన పరిణామాలు బలం చేకూరుస్తున్నాయి. గండుగులపల్లి నుంచి హైదరాబాద్ నివాసానికి వెళ్లిన తుమ్మలను.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు మరికొందరు నేతలు నేరుగా కలిసి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. వారం రోజులుగా క్యూ కడుతున్న అభిమానులు బీఆర్ఎస్ టికెట్ దక్కని నేపథ్యంలో అసంతృప్తికి గురైన తుమ్మల ఇటీవల హైదరాబాద్ నుంచి ఖమ్మం వచ్చిన క్రమంలో ఆయన అనుచరవర్గం మహార్యాలీతో సత్తాచాటింది. అలాగే ఆ ర్యాలీలో బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు లేకుండా తుమ్మల ఫొటో ముద్రించి ఉన్న తెల్లజెండాలను రెపరెపలాడించారు. దీంతో తుమ్మల బీఆర్ఎసను వీడటం దాదాపు ఖాయమన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో వారంరోజులుగా గండుగులపల్లిలో ఉన్న తుమ్మలను కలిసేందుకు ఉమ్మడి జిల్లా నుంచి ఆయన వర్గం నాయకులు, అనుచరులు, అభిమానులు క్యూ కట్టారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సిందేనని, కాంగ్రెస్ లో చేరాలని, లేదంటే స్వతంత్రంగానైనా పాలేరు నుంచి పోటీ చేయాల్సిందేనని తుమ్మల ఎదుటే స్పష్టం చేశారు. ఇప్పటికే బీఆర్ఎసలో అవమానం జరిగిందని, ఎన్నికల తర్వాత మళ్లీ వాడుకుని వదిలేస్తారని పలువురు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. దాంతో 'మీ మాటే నామాట' అని చెప్పిన తుమ్మల తాను పాలేరులో పోటీచేస్తానని, గోదావరి జలాలతో ప్రజల పాదాలు కడుగుతానని, క్షేత్రస్థాయిలో ప్రతీ ఒక్కరు ఎన్నికలకు సన్నద్ధం కావాలని సూచించారు. కానీ ఈ విషయంపై తుమ్మల ఎక్కడా బహిరంగంగా స్పష్టతనివ్వలేదు. బీఆర్ఎసనుంచి ఎంపీ నామ నాగేశ్వరరావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాదులో ఆయన్ను కలిసి చర్చించినా ఆయన మెత్తబడలేదు.

తనకు పాలేరు టికెట్ ముఖ్యమని, వేరే పదవులు అవసరంలేదని, పాలేరు ప్రజలకు తానిచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే పాలేరు ఎమ్మెల్యేగా పోటీచేయాలనేది తన లక్ష్యమని పలుసార్లు స్పష్టంచేశారు.

# కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పచ్చి బూటకం : మంత్రి కొప్పుల ఫైర్




హైదరాబాద్ : ఎన్నికలకు ముందు దళితులను, గిరిజనులను కాంగ్రెస్ డిక్లరేషన్ పేరిట మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో 40 కోట్ల మందికి పైగా దళిత, గిరిజనులు ఉన్నారు. 50 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజనులను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ మాటలు నమ్మేందుకు దళిత, గిరిజనులు అమాయకులు కారన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ తెలంగాణలో కాకుండా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా ఈ డిక్లరేషన్ విడుదల చేయాల్సి ఉండేదన్నారు. ఇప్పుడు డిక్లరేషన్ పేరుతో హడావుడీ చేస్తున్నా ఆ పార్టీ.. ఇన్నేళ్లు ఈ పథకాలు అమలు చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో దళిత, గిరిజన విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు ఎన్ని పెట్టారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం 1006 రెసిడెన్షియల్ స్కూళ్ళు పెట్టిందని స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో దళిత, గిరిజనులకు అడ్మిషన్లు దొరుకుతున్నాయంటే అది రెసిడెన్షియల్ విద్యా ఫలితమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దళిత బంధు లాంటి పథకం ఎందుకు లేదు..దళిత బంధు కోసం 12 లక్షల రూపాయలు కాదు, కాంగ్రెస్‌కు దమ్ముంటే తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఐదు లక్షలు ఇస్తే చాలని సవాల్ విసిరారు. కేవలం ఎన్నికలు ఉన్నాయనే తెలంగాణలో డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ డ్రామాలు ఆడుతున్నదని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు ఓట్ల మీద ప్రేమ తప్పా దళితుల మీద లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత, గిరిజనుల అభివృద్ధి జరుగుతున్నదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పథకాలకు కాపీ కొట్టి ఏదో చేస్తామని కాంగ్రెస్ భ్రమలు కల్పిస్తున్నది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వచ్చి, మరింత సమర్థవంతంగా పథకాలు అమలు చేస్తామన్నారు. ఎనిమిదేళ్లలో దళిత బంధు అన్ని దళిత కుటుంబాలకు వర్తింపజేస్తామన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ ఓ బూటకమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బంధులో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదనేది దుష్ప్రచారం మాత్రమే. ఎన్నికలు ఎలా వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 115 మంది అభ్యర్థులతో జాబితా విడుదల చేసుకోవడం మా ఎన్నికల సంసిద్ధతకు నిదర్శనమని మంత్రి తెలిపారు.

# బీసీలకు ఆర్థిక చేయూత నిరంతర ప్రక్రియ : మంత్రి గంగుల



కరీంనగర్ : బీసీ కుల వృత్తిదారులకు ఆర్థిక చేయూత అందించడం అనేది నిరంతర ప్రక్రియ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ పద్మనాయక కల్యాణమంటంలో 686 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సమైక్య పాలనలో చేతి వృత్తులు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. కనుమరుగైనా కులవృత్తులు కాపాడాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ కులవృత్తులను ఆదుకుంటున్నారని, తెలంగాణ తెచ్చుకున్నదే వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకని తెలిపారు. దేశం వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ పార్టీనే కారణమన్నారు. ఇన్నేండ్ల పాలనలో కాంగ్రెస్ ఒరగబెట్టిందేమీ లేదన్నారు. సాగుకు మూడు గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలో.. నిరంతర విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఎన్నికల సయయంలో వచ్చి మాయ మాటలు చెప్పే పార్టీల మాటలు నమ్మొద్దన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : VISHWANATH V, Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com